REGD. NO. M. 3152

5—12—52 శుక్రవారం

శాసనసభలో క్రొత్త ప్రజాస్వామ్య ప్రతిపక్షం

ESTD: 1930

జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

సంపుటి 24	మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి	సంచిక 49



అపర్ ఇండియావారి 'నా యిల్లు' లో నాగయ్య, లింగమూర్తి

ఆంధ్ర రాజకీయాలు

★

రాజకీయ పరిశీలకుడు

అందరూ ఆశించినట్టు యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంటు ఆదర్శాలపై క్రమశిక్షణ చర్య తీసుకోనటుకు నిరాకరించింది. రేపు జనరల్ బాడీకూడా ప్రకాశంగారిని సమర్థించబోదు.

కార్యవర్గంలో గాని, జనరల్ బాడీలో గాని, కమ్యూనిస్టులు మెజారిటీ వున్నారని తెలిసి కూడా, తనఅధ్యక్షతన్నే, తనఅభిప్రాయాన్ని తృణీకరించకేసుకోవడంలో, ప్రకాశంపంతులుగారు తనఅశక్తతను తనుగానే బహిరంగపరచుకొంటున్నారు.

కానిప్పుడైతే ప్రజా సోషలిస్టుపార్టీ ఆహ్వానం అంగీకరించి, కమ్యూనిస్టు వ్యతిరేకత విషయంలో సోషలిస్టులతో లోలోపల ఒక అభిప్రాయానికొచ్చినప్పుడు, గౌరవంగా, బహిరంగంగా యు. డి. ఎఫ్. నుండి బయటకు వస్తే బాగుంటుందిగాని, వారు బయటకుపోయే పరిస్థితి కల్పించనిదే పోకూడదని కూర్చోవడం ప్రకాశంపంతులంతటివాడికి తగినట్లుగా లేదు.

* * *

ఇకఇప్పుడెటూ బయటకు రాకతప్పదు. అప్పుడు పంతులుగారితోకూడా ఎంతమంది బయటకురాగలరనేప్రశ్న కూడావుంది. కాని ఎంతమందివచ్చినా, యు. డి. యఫ్. వెన్నెముక మాత్రం విరిగిపోయినట్టే మనం భావించవచ్చు. పంతులుగారితోపాటు టి. ఎల్. టి. పక్షం, పెక్కుమంది స్వతంత్రులు నిష్క్రమించిన తర్వాత, ఇక యు. డి. ఎఫ్. లో ఏముంటుంది? లక్షణంగా యు. డి. ఎఫ్. అనేపేరు తీసివేసి, కమ్యూనిస్టు పార్టీగానే వ్యవహరించవచ్చు. కమ్యూనిస్టు పార్టీవారి ఈ ఐక్యత విఫలమైనందుకు ప్రజాస్వామ్య వాదులందరూ సంతోషించవలసివున్నది.

* * *

యు. డి. ఎఫ్. ఆవిర్భవించినందే, మద్రాసు శాసనసభలో మూడోపక్షానికి అంకురార్పణ జరిగింది. సోషలిస్టులు, కృషీకార్ లోక్ పార్టీ, కొందరు స్వతంత్రులు కలసి ఇటు కమ్యూనిస్టు,

ప్రకాశంగారుగూడా ఇందులో కలుస్తారా?

అటు కాంగ్రెస్ వ్యతిరేకపక్షంగా వ్యవహరించుటకు ప్రాథమిక సంప్రతింపులు జరిగినవి. బహుశా శాసనసభలో ఈపక్షం బలపడవచ్చునని మనమూహించవచ్చు.

* * *

ఈపార్టీ స్థాపనలో ప్రకాశంగారి ప్రమేయంకూడా వున్నదని కమ్యూనిస్టుల దినపత్రిక చెబుతున్నది. రేపు యు. డి. ఎఫ్. జనరల్ బాడీ సమావేశంలో కార్యవర్గ తీర్మానమే ఆమోదించబడితే, పంతులు, విశ్వనాథం ప్రభృతులు ఈ క్రొత్త పార్టీలో చేరగలరని వారి ఊహ.

* * *

పంతులుగారు చేరినా చేరకపోయినా ఈ క్రొత్తపార్టీ నిర్మాణం విచారించ దగిందికాదు. కేవలం ప్రభుత్వాన్ని పడగొట్టే తలంపుకంటే, నిర్మాణాత్మకమైన వ్యతిరేకతతో, ప్రభుత్వాన్ని సరైన దారిలో నడుపుటకు ప్రయత్నించడం ఉత్తమంగదా!

యిదివరలో నిర్మాణాత్మకంగా రాజాజీ ప్రభుత్వంతో సహకరించడమే తమ విధానమని సోషలిస్టునాయకుడు విజయనగరం రాజా స్పష్టంచేసి వున్నారు. కృషీకార్ లోక్ పార్టీ మొదటినుండి సుస్థిరప్రభుత్వాన్నే కోరుతున్నది. ఈపరిస్థితులలో నూతనంగా అవతరించబోయే ఈ అపోజిషన్ పార్టీ ఈ దృష్టితోనే నడవగలదని మనం భావించవచ్చునేమో!

* * *

సోషలిస్టులు, ప్రకద కోటయ్యగారిలాంటి వారుకూడా ఈ క్రొత్తపార్టీ నిర్మాణంలో భాగస్వాములుగాబట్టి, బహుశా ఎటుతిరిగినా ప్రకాశంపంతులు, విశ్వనాథంగారలు కూడా యిందులోనే ప్రవేశించగలరని, అనుకోవచ్చు.

కమ్యూనిస్టులతో అభిప్రాయాలు భేదించినప్పుడు, కాంగ్రెస్‌తో పొత్తు కుదరనప్పుడు, యిక ప్రవేశించ తగింది యిదేగదా!

* * *

పంతులుగారు పరిశీలిస్తే, తాలిరుగా ప్రభుత్వాన్ని పడగొట్టాలనే పంతులు పట్టుదలనేది చాలమంది సందేహం. పంతులుగారి పట్టుదల సాధారణంగా అలాటి మార్గాలవైపే పోతుంటుంది. కాని యిటీవల విషయంలో రాజాజీ మంచిపనిచేస్తే మనం ఎందుకు వ్యతిరేకించాలి? అని పంతులుగారన్నారట. పంతులుగారిలో అంతమార్పు రావాలేగాని, అంతకంటే సంతోషించదగిన విషయం మరొకటుండదు.

* * *

ఒకవేళ ప్రభుత్వాన్ని వ్యతిరేకించడంలో యు. డి. యఫ్. స్థానాన్ని, ఈ క్రొత్త అపోజిషన్ ఆక్రమిస్తే! వ్యతిరేకించాలనేవారంతా వ్యతిరేకిస్తే రాజాజీమంత్రివర్గం అధికారం లేకుండా పడిపోతుంది. ఆతర్వాత? తిరిగా క్రొత్త ఎన్నికలా?

గతఅనుభవంతో ఏ పార్టీ వారు సాహసిస్తారు తిరిగా ఎన్నికలలో పాల్గొనుటకు? కమ్యూనిస్టులుసైతం సాహసించరనే నా అభిప్రాయం. గతపర్యాయం ఒక్కొక్క అభ్యర్థికి సరాసరి మూడైనలవైవేలకు తక్కువకాలేదు ఎలక్షన్ ఖర్చులు. తమిళనాడులో కొంత లక్షణాలుంటట! అలాంటప్పుడు తిరిగా ఆయన్ని ఆ కోల్పోవాలనేవారు ఎవరుంటారని నా అభిప్రాయం. ఒకవేళ అన్నిపార్టీలు పోటీచేసి తిరిగా ఎన్నికలలో పాల్గొన్నా, ఇప్పటిలాగా కూడా కాకుండా ఏపార్టీకి నిశ్చితమైన సంఖ్యాబలం వచ్చేటట్లులేదు. అలాంటప్పుడు ఫాసిస్టు మంత్రివర్గాలచరిత్ర యిచ్చటా పునరావృతం కాగలదు. సుస్థిరప్రభుత్వం ఒకటేర్పడి, ఒడుదుడుకులులేకుండా సాగిపోతున్న ప్రకృతం, దాన్ని భంగపరచి, రాష్ట్రాన్ని అరాజకం పాలు చేయడం ఎవ్వరికీ కూడనిపని.

* * *

అందువల్ల కొత్తగా ఏర్పడ్డ ఈ క్రొత్త ప్రతిపక్షం ప్రభుత్వాన్ని పడగొట్టుటకుగాకుండా ప్రభుత్వం మరింత సమర్థనీయంగా నిర్వహించబడుటకు, మరెన్నో అభివృద్ధికర పనులు జరుపుటకు తోడ్పడవలసిందిగా కోరుతున్నాము. ఇటు ప్రభుత్వపక్షముగాకుండా, అటు కమ్యూనిస్టులతో చేరకుండా, వున్న ఈ పక్షంమీద పై నుదహరించిన బాధ్యతవున్నదని మరిమరీ చెప్తున్నాం. ఆ బాధ్యతా నిర్వహణలో ప్రజల సానుభూతి దానికెప్పుడూ వుంటుంది. ఆ దృష్టితోనే ఈ క్రొత్త పక్ష ఆవిర్భావం సంతోషిస్తున్నాం.

నెల్లూరు పిల్లల మహాసభ

నెల్లూరు పిల్లల మహాసభ ఈ నెల 31, జనవరి 1 తేదీలందు నెల్లూరులో జరుగును. మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు ఈ సభలకధ్యక్షతవహింతురు. శ్రీ గోపాలరెడ్డిగారు సభలను ప్రారంభింతురు. ఈ సందర్భములోనే నెల్లూరులో ఆంధ్ర బాలానందసంఘం స్థాపించబడును. సభ్యత్వ రుసుము ఒక రూపాయి, పిల్లలందరు సభ్యులుగా చేరాలి. నెల్లూరులోని పిల్లలందరు పై సభలకు జేనకులుగా విచ్చేసి జయప్రదము చేయవలెను. వివరాలకు: స్థానిక కార్యదర్శి పి. వి. సుబ్బులక్ష్మి C/o పి. వి. నారాయణరావు, ఏజంటు ఇంపీరియల్ బ్యాంకు, రంగనాయకులపేట, నెల్లూరు గారిని అడిగి తెలుసుకోవచ్చు.

శుచికి — రుచికి — పేరుగన్న

హోటలు "అజంత"

(లాడ్జింగు & బోర్డింగు)

ట్రంకురోడ్డు — నెల్లూరు

అభిమానుల కోరిక మేరకు భోజనము రేటు రూ 0-12-0 ల నుండి, రూ 0-10-0 లకు తగ్గించడమైనది. తగురీతిగ ప్రోత్సహింప గోరిక.

ప్రొప్రయిటర్సు

హోటలు "అజంత"

సీరియల్ కథ

★ పైఠా ★

యూగిక్ ఇస్టనోవ్ ఉజ్జ్వలభవిష్యత్ కలిగి వాడని అందరూ అనుకొనేవారు. యింటిలో మంచి సంస్కారం. పీటర్స్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో మొదటివాడుగా పట్టభద్రుడయినాడు. కొద్దికాలంక్రితమే చనిపోయిన తండ్రిగారిద్వారా ఉన్నతసమాజంతో స్నేహం. ఒక్కళ్ళో మంతి అందరి పెద్ద ఉద్యోగం. అన్నిటికి మించిన అదృష్టం - భార్యోదయమని పెళ్ళి చేసుకోకపోయినప్పటికి బాగా వుంది. యూగిక్ ఇస్టనోవ్‌కు అన్న ఆంక్షలు. పిల్లలకి నెల ఆరవేల రూబుల్స్ యిచ్చి తండ్రి తనభార్యతో పీటర్స్‌బర్గ్ మరికర చక్కిలలో విలాసమైన జీవితాన్ని గడుపుతుండేవాడు. వేసవిలో మాత్రం ఎస్టేటును చూచిపోవడానికి వచ్చేవాడు. ఆఎస్టేటు వ్యవహారాల అజ్ఞాయి షీలో తిల యిరికించుకోకుండా యితడికంటె అభ్యుదయ స్వభావంగలిగిన మేనేజరు ఒకరికి బాధ్యత అప్పగించి పూర్తుకున్నాడు. అతడు ఎస్టేటువ్యవహారాలతో ఏమాత్రం శ్రద్ధ, శ్రద్ధ తీసుకొనేవాడుగాదు. అయినా అతడిపై పంపూర్ణవిశ్వాసం వుంచేవాడు.

తండ్రి మరణానంతరం అన్నదమ్ములు ఆస్థిపంపకానికి పూనుకోవడానికి మించినఅప్పులు బయటపడ్డాయి. నూరువేల రూబుల్స్ ఖరీదు చేసే పాలం వేత్తవద్వారా సంక్రమించిందని, తండ్రిచేసిన అప్పులకు తాము వారసులం కామని, అప్పులు ఎగకొట్టడానికి పూనుకోవలసి వస్తుందని వారించేపర్యంతం భూస్వామి ఒకరు తీరకండిగా యివ్వవలసిన బాకీతాలూకు క్రాంతరినోటుతో పీటర్స్‌బర్గ్‌వచ్చాడు. అప్పులన్నట్టుటికి ఆ ఆస్థిపై అజ్ఞాయిప్రాయాడల తను జాగ్రత్త తీసుకుంటే (అదేమిం, దూరంగావున్న భూములని అమ్మి అప్పుతీర్చగా) కొద్దిపాటి ఎకరాల కేదభూమి, పంచదార ఫ్యాక్టరీ, 200 ఎకరాల మిగులుతుందని అభూస్వామి పలహా యిచ్చాడు.

ఆ పలహాపై కారం యూగిక్ చూడడాని కని కీవిలో ఎస్టేటుబ్రాంచికి పోయాడు. పూర్తిగ పరిశీలించాడు ఉద్యోగం వదలలేమని, తల్లితో యిక్కడనే వుండిపోయాడు. ఎస్టేటును జాగ్రత్తచేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఉదారస్వభావుడైనప్పటికి అంచనాకి 4000 రూబుల్స్ చొప్పున కేక ఒకేసారి 80,000 రూబుల్స్‌నాని యిచ్చేట్లు, అన్ని ఎస్టేటులో తనపిన్ని వాటా వదులుకోవట్లుగ అన్న అందుగ్రితో పరిష్కారమొనర్చుకున్నాడు.

పరిష్కరించుకొని తల్లితో గ్రామంలో తన యింటిలో వుంటూ ఎస్టేటు వ్యవహారాలను స్వయంగా అజ్ఞాయిప్ చేసుకుంటు న్నాడు.

మామూలుగ కయస్థుల మురిసినవాడు మిక వాదులుగను, యువకులు చూచునుకోక తీవ్ర వాదులుగను ఉంటారని ఒక చరిత్ర. కాని అది అంత నిజంకాకేమో స్వాభావికంగా యువకు లే మితవాదులు, తనచేవితవిధానాన్ని ఆలోచించ కుండానే, ఆలోచించేందుకు సమయంగూడ చిక్కకేమో- వారి భూర్వీకుల జీవితపంథాని ఆదర్శంగా నిడుకొని, జీవితాన్ని సాగిస్తుం టాడు. (అందువలన యువకులే మితవాదులుగ వుంటారు)

ఆరకపు జీవితమె యూగిక్‌ది. గ్రామంలో స్థిరనివాసం ఏర్పరచుకొని, తండ్రి పరిచయ పెత్తనదారీతనని తెల్సుకొని, తాత జీవితాన్ని ఆదర్శంగా పెట్టుకొన్నాడు. తాత జీవిత ధోరణిని అలవర్చుకోవడానికి ప్రయత్నించడం ప్రారంభించాడు. ఇంటిలో, తోటలో, ఎస్టేటుపెత్తందారీలో మొత్తం అన్నివోట్లు తాతగారివలె ప్రతిని ధారీయెక్కువగా, ఒక్రమంలో, మంచి పద్ధతిలో అకాలానికిసిపట్టుగ కొద్దిమార్పులతో వ్యవహారం నడిపిస్తున్నాడు. ఇతనిపదవడి అందరికి కృష్ణిగ్గించింది. తన వ్యవహారాన్నంతా పాగించడానికి చేయుతనిచ్చేవని చాలమంది. భ్యాంతులకు, బుణదాతలకు యిచ్చవలసిన బాకీలు సర్దాలి. అందుకు భూములఅమ్మకానికి, బుణపడిమ్మకానికి కాయదాలు చేసుకోవాలి. పెపింగ్ ఎస్టేటును ఒకదారి లోకి తీసుకురావడానికి ఎంతోదబ్బు కావాలి. 400 ఎకరాలభూమి, పంచదారఫ్యాక్టరి, తోట పీటర్సు బర్గు జీవితాన్ని వదులుకోవాలంటె ఎంతో కావాలి. ఏమాత్రపు అశ్రద్ధచేస్తే అంతాకాకేమై పోయేట్లుగవుంది.

చేతిందె పనివుంది. దీనికి తగిన శారీరక ప్రోత్సహకం మానసికబలం కండు యూగిక్ పుష్టిగవున్నాయి 26 సం॥ వయస్సు, పాదవరి

రచన:
టాల్‌స్టాయ్
అనువాదం:
"కొసరాజు"

గాడు, పొట్టివాడుగాడు. కాలింభాగాలకి పీకందుతగిలిన వస్తాదులాగ శరీరంగలవాడు. రక్తం చిక్కబట్టివున్నాడు. గుర్తుకు పెదరక్త మయింగవుంది బండ్లు, పెదిమలు పవపవలాడు తున్నాయి. తిలపెంట్రుకలు నిండుగ లేకపోయి వళ్ళటికి పెత్తగ బంపుంతిగి వున్నాయి. శారీరకంగావున్న లోపమల్లా కొద్ది మునకమా తమె. పోరాటంలేకుండ లండిసాగదు. అందుకు పెళ్లి తోడుపెట్టుకోవడం అల్వాటు చేసు కున్నాడు తోడులేకుండ వ్యవహరించలేదు. ఆతోడుగుస్త చుక్కుమీద బాగవుంది.

ఇదీ శారీరకస్వభావం. యిక మానసికమైన చిత్రణ. మంచివారు అతన్ని మంచిగ చూస్తారు, అభిమానిస్తారు అని చెప్పవచ్చును. తనతల్లి తనను ఎప్పుడూ అందరికంటె అధికంగ ప్రేమిస్తుంది. భర్తచనిపోయినరోజువారి తన అభి మాన అనురాగాలెకాకుండ తన జీవితాన్ని యూగిక్‌పై కేంద్రీకరింపజేసింది తల్లిమాత్రమే గాదు అతడివలె ప్రేమించేది. తనతో కలసి చదువుకున్న తన పరిచయులంతి అభిమానించ డమే కాకుండ గౌరవించేవారుగూడ. ఎవ్వరి పైన ఆకస్మికంగా గతిగేవాడు. అతడే మి చెప్పినా ఎమ్మకుండ వుండడమంటే అసంభవం. వినయపూర్వకమైన, లోలగవుండె మనిషం, అ కండర్లుగల్గివుండె ప్రత్యేకత యితడిని అనుసరిం చడంగాని. మోహాన్ని, అలద్దాలని వుంటాయని వర్ణించడంగాని కష్టం.

అతడి ఐశ్వర్యమే తన వ్యవహారాలకెంతో ఉపకరించింది. ఇంకొకటి అస్థిర్వవన్న బడ్డీ వ్యాపారస్థుడు యితడిని నమ్మేవాడు. కరణం, మునిసిఫ్, వైద్యు వారు యితరులను ఎవ్వరినైన మోసగించడానికి కాకుండ మాటే వారుగాని, యూగిక్‌కడబొచ్చేవరికి కాకుండ్యా పైన, వినయమైన, ఆందమయిన యితడిమాటి ఆనం దంతో వరవశులై మోసంచేయాలనె తలంపుని మరచిపోయేవారు.

మేం ఆఖనరోజులు, పట్టణంలో కాకట్టుబా నుంచబడిన భూమిని అమ్మడానికి యెలాగో కాకట్టువిమోచన కేయండుగు. యూగిక్, సుగ్రాలు, ఎద్దులు, బస్సుకొనడానికి పిటికి దావడిచేయడానికి కాకటసివడబ్బును కర్తనని వద్దనే అప్పుతీసుకొన్నాడు. కలవ బండ్లకొక్కం

జమీందారీతు

పత్రికచందా

సంవత్సరానికి	6-8-0
6 మాసాలకు	3-4-0
విడి ప్రతి	0-2-0

ఆరు మాసాలకు తక్కువ చందా అంగీకరించబడదు

డాడు. కర్రదుంగులు కనిపించడంలేదు. పాలా నికి కావలసిన ఎనుము 80 బండ్లపై తెచ్చాడు. అంతా సిద్ధంచేశాడు. యింతటికీ బాగారం కావలసివుంది.

2

యింతటి జాగ్రదవస్థలో ఒకఅవసరమైన వినయం యూగిక్‌ను కాధపెట్టసాగింది. యువకులందరిమాదిరిగానే యితడికూడ వర కాలస్త్రీలతో సంబంధం ఉన్నది. కుద్దుగోత్రి యుడుగాడు, స్వేచ్ఛాలాలసుడుగాడు కారీరక ఆరోగ్యానికి, మానసిక విశ్రాంతికోసం ప్రేము కలాపం పాగిస్తున్నట్లుగ చెప్పుకునేవాడు. 16 వ ఏటినుండి ప్రారంభించాడు. తనవీర పాగిం చాడు. కామవాంఛలాలసుడుగాని, వ్యభి చారిగాని వ్యవహరించలేదు అలవ్యసనూడ కాకేదు. అది లా పీటర్స్‌బర్గులో ఒకవర్తే స్త్రీతో సంబంధం ఏర్పడింది. కొంతకాలానికి ఆమె చెడిపోయింది యితరవేశ్యాట్లు చేసు కున్నాడు అలాగ అపైపూర్యవహారాలన్ని పాఠీగా వదలిపోయాయి.

ఇప్పుడు పల్లెరోవిలసిస్తున్నాడు. ఇదు వెలుతువపుటికి ఏమిచేయలనిపించి తోచలేదు. బ్రహ్మచర్యం తనజీవితంలో చాల దుస్సహిత మని తెల్సి వెడుతుండి.

కోర్కె తీర్చుకొనేందుకు బస్తికిపోక తప్పదా? వీలస్తికి? ఎలాగు? యీఆలోచనలు తన మనస్సును పాడుచేస్తున్నాయి. కోర్కె తీర్చుకోవడం అత్యవసరమని నిర్ణయించు కున్నాడు. లక్షపోయే స్త్రీలందరిపైన తన మాధ్యజాపోతున్నాయి. దాంతో తను కోర్కె తీర్చుకోవడం అవసరం ఆకి స్థిరనిర్ణయానికి వచ్చాడు.

వ్యగ్రామంలో వివాహితులతోగాని, అవి వాహితులతోగాని సంబంధం పెరపడం తన కిష్టంలేదు. అందరిపైతులమాదిరి గాకుండ తన శాతి, తండ్రులు స్త్రీసంబంధమైన వ్యవహారా లలో, పరిశ్యేష్ఠజీవితవిధానాన్ని అనుసరించే వారనేనిమయం తనకరెఱను. వ్యగ్రామంలో తాత తండ్రులు వైకాంగస్త్రీలతో సంబంధం పెరపలేదు. వినయంగూడ తెలిసిన వారిమాదిరి గాకుండ చేయగూడదని నిర్ణయించు కున్నాడు. కాని, కామవాంఛ హెచ్చుతుంది. అకామవాంఛతో, ఆవర్తరవున్న చిన్నబస్తీలో వ్యవహారంపాగిస్తే ఏదైన కుంభదించవచ్చునని భయంతోను, వైగా కానివయసుగండాటి పోయింది. అగ్రామంలోని తనకోర్కె తీర్చు కోవడం అవసరం ఆకి స్థిరనిర్ణయానికి వచ్చాడు.

కొంతకాలానికి ఆమె చెడిపోయింది యితరవేశ్యాట్లు చేసు కున్నాడు అలాగ అపైపూర్యవహారాలన్ని పాఠీగా వదలిపోయాయి.

ఇప్పుడు పల్లెరోవిలసిస్తున్నాడు. ఇదు వెలుతువపుటికి ఏమిచేయలనిపించి తోచలేదు. బ్రహ్మచర్యం తనజీవితంలో చాల దుస్సహిత మని తెల్సి వెడుతుండి.

కోర్కె తీర్చుకొనేందుకు బస్తికిపోక తప్పదా? వీలస్తికి? ఎలాగు? యీఆలోచనలు తన మనస్సును పాడుచేస్తున్నాయి. కోర్కె తీర్చుకోవడం అత్యవసరమని నిర్ణయించు కున్నాడు. లక్షపోయే స్త్రీలందరిపైన తన మాధ్యజాపోతున్నాయి. దాంతో తను కోర్కె తీర్చుకోవడం అవసరం ఆకి స్థిరనిర్ణయానికి వచ్చాడు.

వ్యగ్రామంలో వివాహితులతోగాని, అవి వాహితులతోగాని సంబంధం పెరపడం తన కిష్టంలేదు. అందరిపైతులమాదిరి గాకుండ తన శాతి, తండ్రులు స్త్రీసంబంధమైన వ్యవహారా లలో, పరిశ్యేష్ఠజీవితవిధానాన్ని అనుసరించే వారనేనిమయం తనకరెఱను. వ్యగ్రామంలో తాత తండ్రులు వైకాంగస్త్రీలతో సంబంధం పెరపలేదు. వినయంగూడ తెలిసిన వారిమాదిరి గాకుండ చేయగూడదని నిర్ణయించు కున్నాడు. కాని, కామవాంఛ హెచ్చుతుంది. అకామవాంఛతో, ఆవర్తరవున్న చిన్నబస్తీలో వ్యవహారంపాగిస్తే ఏదైన కుంభదించవచ్చునని భయంతోను, వైగా కానివయసుగండాటి పోయింది. అగ్రామంలోని తనకోర్కె తీర్చు కోవడం అవసరం ఆకి స్థిరనిర్ణయానికి వచ్చాడు. కండో వాని కంటబడకుండా చేయాలని, కామాన్ని తీర్చుకొందామనుకొన్నాడు. ఆరోగ్యం నిమిత్తమే కామచేస్తున్నానని, తన కా కామ సమాధాన పరచుకొనేవాడు. యీనిర్ణయం తీసుకున్నప్పటి నుండి కోర్కె ప్రబలమై అశాంతిపెచ్చింది. గ్రామకెద్దతోగాని, వైకం, వడ్రంగి మర్యాదితోగాని మాట్లాడేటప్పుడు స్త్రీలసంబంధమైన సంభాషణకు దింపేవాడు. కారిపక్ష వ్యక్తిగానే వైద్యారణిలో తిరవాదాన్ని పాగించే వాడు. స్త్రీలను తోపారచూడడం పెచ్చిందింది.

(క్రమం)

కామినియా నూనె (రిజిస్టర్డు)

శిరోజములకు - మెదడుకు
అద్భుతమైన శాస్త్రోక్తమగు
తలనూనె



పెంట్రుకల కాతిపోవుటను నివారించును - తలను - మెదడును చల్లబరచి - పెంట్రుకల పెరుగుదలను కట్టివరచును - శిరోజములకు అందమును - కాంతిని కలిగించి మం చి ని ద్ర తెరుగుటకు తలకు మనసునకు శాంతిని కలిగించి స్వస్థతరచును.

ఓటో దిల్ బహార్ [రిజిస్టర్డు]



ఆకర్షణీయమును ప్రజాను రంజకము ఈవాసన ద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసుల ఆనందము నొందుడు.

మంచివాసన కొనసాగుటయందు అనుదినవస్తువ్యాప్తిని తెర కాలమునుండి కడంచియున్న యీవాసనద్రవ్యమును కొన్ని బొట్లు దినచరమాలపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమఘుమను మనోహరవాసన వెదజల్లును

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGENTS:-Anglo-Indian Drug & Chemical Co, BOMBAY

తెలుగునీళ్లు అరవదేశానికి పోలసేదు అన్న సూత్రానికి ప్రభుత్వం అంగీకరించినట్లయితే కృష్ణా పెన్నారు అనే ప్రాజెక్టుకు, నందికొండకు వైషమ్యం ఉండకూడదు. ఆంధ్ర దేశం యొక్క అభివృద్ధికి ఈ రెండు ప్రాజెక్టులు అవసరం. రెంటిలో దేనికూడా తోసి వేయటకు వీలులేదు. తెలుగుదేశంయొక్క అవసరాలకు మించిననీళ్లు గోదావరి కృష్ణా పెన్నా నదులగుండా లభ్యమయ్యేటట్లయితే, అట్టినీరు దక్షిణాదివ్యులకు పోవడానికి ఎవ్వరూ ఆక్షేపించరు.

అరవల బూచినిజూపి సోమశిలరిజర్వాయర్ నిర్మాణాన్ని ఆక్షేపించడం సబబుగాదు!

నీరు మద్రాసు 25 లక్షల ఎకరములకు సరిపోతే కృష్ణనీరు నిధిగా సిద్ధేశ్వరం రిజర్వాయరునుండి పెన్నలోకి దింపవలసివుంటుంది. ఇంతేగాక సిద్ధేశ్వరం డాముకు కావలసినంత [illegible] రాయలసీమ అభివృద్ధికొరకు సిద్ధేశ్వరం ఆనకట్ట మిట్టకొండను కటింగు, పూర్వం అనుకున్నంత ఎత్తు, లోతు, వెడల్పుగాకున్నా, పరిరంభి, సిద్ధేశ్వరం డాముకు 100 అడుగుల ఎత్తున మిట్టకొండలు కటింగు 50 అడుగులలోతున మూర్తి సోమశిల ఆనకట్టను, కడప గ్రామాలు మునగకుండా

సోమశిల రిజర్వాయరు కృష్ణానదివాసులకు గూడా ఎంతో లాభదాయకంగా వుంటుంది!

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య

సోమశిలవద్ద ఆనకట్ట, రిజర్వాయరు నిర్మించి నట్లయితే నెల్లూరుజిల్లాలో పెన్నకు దక్షిణభాగ మంతా—కోవూరు, కావలి, ఆత్మకూరు తాలూకాలు రెండుకార్లు పుష్కలంగా పండగలవు

గత 2 సంవత్సరాలనుండి తెలుగుదేశాన్ని పురోభివృద్ధిపరచుచున్న కృష్ణా జలవినియోగమును గురించిన సారాంశం ఇదే!

ఈ కాలపరిస్థితులవల్ల అవసరమైన వివాదాలకు అవకాశం కలుగుతున్నదికాబట్టి, సర్వతోముఖమైన ఆంధ్రదేశాభివృద్ధికి వుపయోగించగల ప్రాజెక్టును యుక్తమైన సిద్ధేశ్వర, సోమశిల, నందికొండ అని పిలుస్తాం! అనగా కర్నూలుజిల్లాలోని సిద్ధేశ్వరంవద్ద, నెల్లూరుజిల్లాలోని సోమశిలవద్ద, గుంటూరుజిల్లాలోని నందికొండవద్ద వున్నతమైన ఆనకట్టలను నిర్మించవలెనని నా వుద్దేశ్యము. ఈ మూడింటిలో సిద్ధేశ్వరం, నందికొండలవద్ద ఆనకట్టలు అత్యవసరమని ఖోస్లా కమిటీవారు అంగీకరించారు. దీనికి ప్రజలుకూడా సుముఖంగా వున్నారు.

పెన్న కృష్ణ పేరు చెప్పిచెప్పకయునుపే కృష్ణనీరు కావేరికి పోతాయనేఅర్థం ఏర్పడుతున్నది. కాబట్టి నందికొండ ఆందోళనవాదులు సోమేశ్వరం ఆనకట్టకు ప్రబలమైన విరోధాన్ని మొదటినుండి చూపించసాగారు. ఆ కారణంచేత నెల్లూరుజిల్లా ప్రజలు నందికొండప్రాజెక్టు అంతగా ఆక్షేపించలేదు.

సోమశిలవద్ద ఆనకట్ట కట్టినట్లయితే దక్షిణానికి నీళ్లుపోవడానికి దారితీసినవాళ్లము తామని నందికొండవారి ముఖ్యమయిన ఆక్షేపణ, ఆందోళనకూడా! అరవ జిల్లాలకు కృష్ణనీరు పోవలనా లేదా అన్న సమస్య ఇండియా మద్రాసు ప్రభుత్వములు కలిసి తీర్మానించవలసిన విషయం. ఇరువురూ అంగీకరించి ఒక నిర్ణయానికివస్తేగాని, ఇండియాప్రభుత్వం ప్రాజెక్టు వ్యయాన్ని భరించదు. సహజంగా కేంద్రప్రభుత్వంయొక్క కోర్కెలకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం వర్తించజాలదు.

పై అభిప్రాయాన్ని మనం అంగీకరించినట్లయితే ఈ సమస్య తీర్మానము, ప్రాజెక్టుల నిర్మాణము ఒకేసారి జరుగగలదు. అట్టి పరిస్థితులలో సోమశిలవద్ద ఆనకట్టకట్టినంతమాత్రాన నే సోమశిల రిజర్వాయరు నీటిని కావేరికరకు అరవలు తీసుకొని పోతారన్న భయానికి అవకాశముండదు. ఎందుకల్లనవగా ఇండియా మద్రాసు ప్రభుత్వములకు తెలియకుండే అగ్రిమెంటులో కృష్ణానదీ జలాలు ఏయేప్రాంతాలకు పోవలసిందీ నిర్ణయించబడుతాయి. దానికి అందరూ బద్ధులైవుండవలసిందే.

సోమశిల ఆనకట్ట, రిజర్వాయరు నిర్మించినట్లయితే నెల్లూరుజిల్లాలో పెన్నకు దక్షిణభాగమంతా, ఉత్తరంలో కోవూరు, కావలి, ఆత్మకూరు తాలూకాలు పుష్కలంగా రెండు కార్లు పండగలవు. వృథాగా సముద్రానికి పోయే పెన్నానీళ్ళు అరికట్టబడగలవు. పెన్నకు వచ్చే వెల్లువలు అల్పకాలపువే అయినప్పటికీ, తక్కువకపాటివి కావని అంగీకరించవలసివున్నది. పైగా సోమశిల రిజర్వాయరు కృష్ణానదివాసులకుకూడా ఎంతో లాభకరంగా వుంటుంది. ఎందుకల్లనవగా, పెన్న వెల్లువలను అడ్డగించి, సోమశిల రిజర్వాయరులో నింపగలిగినప్పుడు, గండికోట ప్రాజెక్టుగాని, నెల్లూరుజిల్లా అవసరాలకుగాని ఎటూ తీసుకొనిరావలసిన కృష్ణనీరు తగ్గిపోగలదు. అట్లు మిగిలిన నీటిని కృష్ణ, గుంటూరుజిల్లావాసులే వుపయోగించుకోవచ్చు.

సోమశిల డాం కట్టకపోతే మద్రాసుప్రజల త్రాగునీరు, నెల్లూరు, కడపజిల్లా ప్రజల పాలు వుంకెట్టు 146 నుండి 100 అడుగులకుతగ్గించి తెలుగుదేశంయొక్క అవసరాలను, ఎవరికీ నష్టం కానివిధంగా తీర్చవచ్చు. సిద్ధేశ్వరం డాము నుండి పొడిమాలే 86 అడుగుల ఎత్తునీరు (186 నుండి 100 అడుగులకే తగ్గించినందువల్ల) నందికొండ రిజర్వాయరులోకిపోవ, గుంటూరు జిల్లాను అంతటిని, నెల్లూరుజిల్లాలోని పెన్నానదికి వుత్తరంగావుండే మెట్ట తాలూకాలను, కృష్ణాజిల్లాలోని మెట్టతాలూకాలను సస్యశ్యామలం చేయును. పెన్నకు వెల్లువలువచ్చి సోమేశ్వరం రిజర్వాయరునుండి కృష్ణనీరు అనవసరమైనప్పుడు, సిద్ధేశ్వరం రిజర్వాయరునుండి మద్రాసు 50, 60 అడుగుల ఎత్తునీరు నందికొండకు లభించగలదు.

కాబట్టి నందికొండ, సోమశిల, సిద్ధేశ్వరం ఈ మూడు ప్రదేశాలలో ఆనకట్టల నిర్మాణం అత్యంత లాభదాయకమని గుర్తించవలెనని నెల్లూరుజిల్లా ప్రజలయొక్క కోరిక. అరవవారి బూచిచూపి సోమశిల రిజర్వాయరు నిర్మాణాన్ని ఆక్షేపించడం ఎవరికి ఎంతమాత్రం తగదుగాదు. విద్యున్ఛక్తికేక అవకాశాలు లేకవున్న నెల్లూరుజిల్లా మెట్టతాలూకాల వారికి సోమశిల ఆనకట్ట నిర్మాణం ఎంతో లాభకారి. ఈ విషయాన్ని గమనించకుండానే, ఎక్కడనో ఏపార్టీయూ తీర్మానం చేశారన్న కారణంచేత, తెలుసుచుకోలు పాలంకేశలంకేస్తూ సోమశిల ప్రాజెక్టును ఆక్షేపించడం హాస్యాస్పదం.

జమీన్దారీ రద్దుచట్టం
(సవరణలతో చట్టానికి కలిపి)
హైకోర్టు అడ్వకేటు: శ్రీ ఆర్. వెంకటసుబ్బారావుగారి వ్యాఖ్యానంతోటి.
వెల రు 1-0-0. పోస్టేజి వేరు.
జమీన్ రైతు — నెల్లూరు.

గుంటూరు మున్సిపల్ ఎన్నికలు

22 సభ్యులమీద దావాలు

గుంటూరు మునిసిపల్ ఎన్నికలు గత 25 తేదీ, ఎలాటి సంఘటనలు లేకుండా, ప్రశాంతంగా జరిగిపోయినవి. ఈ ఎన్నికలలో పార్టీలుగా ప్రజాసోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, సిటిజన్సు ఫ్రంటు పోటీచేసినవి. కాంగ్రెస్ పార్టీ అధికారయుతంగా ఎన్నికలలో పాల్గొనలేదు. ప్రకాశంపంతులుగారితో పాటు తామూ మారుతున్న నడింపల్లి పంతులుగారు ఈ సారి కూడా ఛైర్మన్ కావాలని నిశ్చయించుకొన్నాడు జేసి పాలాకావడానికి పోయారు. ఎంతప్రయత్నం చేసినా ప్రొద్దు ఎదురైంది. అందరికంటే అధిక సంఖ్యలో గెలిచిన సిటిజన్సు ఫ్రంటు అభ్యర్థుల ఎన్నికలు చెల్లవంటూ అందరిమీద దావాలు వేయించారు. గుంటూరు టౌను మొత్తంమీద ఎక్కువఓట్లువచ్చి గెల్చిన శ్రీ కొమాటి గాంధిచౌదరి మీదకూడా దావా వేశారు.

పార్టీల బలాబలాలనుబట్టి నడింపల్లివారికి ఎటువంటివా పోటులేకుండా పోయింది.

పార్టీల బలాబలాలు:

సిటిజన్సు	20
ప్రజాసోషలిస్టులు	7
కమ్యూనిస్టులు	6
స్వతంత్రులు	3
మొత్తం	36

అందువల్ల నడింపల్లివారు అప్పుడే అన్ని పార్టీలవారితో మంతనాలు ప్రారంభించారు. ఈ మంతనాల విఫలతే 22 మందిమీద కోర్టులో దావాలు వచ్చుటకు కారణంగా తోస్తుంది.

ఈ 12 తేదీ ఛైర్మన్ ఎలక్షన్ జరుగబోతున్నది. సిటిజన్సు ఫ్రంటు తరఫున గాంధీ చౌదరిగారుగాని, దేవరాల నానుమయ్యగారుగాని ఛైర్మన్ క్యాండిడేటుగా ఎన్నుకొబడవచ్చునని రూఢిగా తెలుస్తున్నది. నడింపల్లివారు మాత్రం నిలబడరు కాని వారి అభ్యర్థి మాత్రం వుంటారని తెలుస్తున్నది. వారి పేరు మాత్రం బయటకు రాలేదు.

—మా గుంటూరు విలేఖరి



మద్యపానాన్ని నిషేధించినట్లే, ఆంధ్ర భాషను చీల్చజేసే రచనల నిషేధించాలె!

నెల్లూరు పౌరసన్మానసభలో శ్రీ కృష్ణమూర్తిశాస్త్రిగారి ఉద్ఘాటన

మద్రాసు ప్రభుత్వస్థాన విశ్వవిద్యాలయ, మహా మహోపాధ్యాయ బిరుదాంకిత పార్వతీపురం కవిసార్వభౌమ శ్రీ వావిళ్ల రామశాస్త్రి గారు 29 వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గం॥ లకు వెంకటగిరి రాజా వారి కళాశాల ఆవరణలో, వారికి నెల్లూరు పౌరులు ఏర్పాటు చేసిన సన్మానసభలో, సభాధ్యక్షులు శ్రీ కొమ్మి లక్ష్మీనరసింహం పంతులు గారు, అధ్యక్షోపన్యాసం చేయుచూ, జనసందోహం నిర్ఘాంతపడి నిశ్చలమై వినుచుండగా, కవిగారి సాహిత్యాన్ని, ముఖ్యంగా వారి ఆంధ్రీకరణ శక్తిని, ఆంధ్రీకరణ సిద్ధాంతాలను, ఆంధ్రీకరణ పద్ధతులను, ఆంధ్రీకరణ ప్రయోజనాలను, ఆంధ్రీకరణ ఫలితాలను, ఆంధ్రీకరణ ప్రభావాలను, ఆంధ్రీకరణ ప్రాముఖ్యాన్ని, ఆంధ్రీకరణ అవసరాన్ని, ఆంధ్రీకరణ అనివార్యతను, ఆంధ్రీకరణ అనివార్యతను, ఆంధ్రీకరణ అనివార్యతను

పెళ్లికట్నములు:

గూడూరువారిది రు 116 లు
కొత్తూరువారిది 58

గూడూరు పెండ్లి

గూడూరు వాస్తవ్యులు అనపల్లి సుబ్బరామిరెడ్డిగారి పుత్రిక సౌభాగ్యవతి శ్రీలక్ష్మమ్మగారికిని బండి రామిరెడ్డిగారి కుమారుడు చి॥ వేణుగోపాలరెడ్డి బి. ఏస్‌సి. గారికిని 28-11-52 తేది రాత్రి గూడూరులో వధువు గృహమున జరిగిన వివాహ మహోత్సవ సందర్భమున అనపల్లి సుబ్బరామిరెడ్డిగారు "జమీన్‌రైతు" కు విరాళముగ రు 116 లు ఒసగిరి.

* * *

కొత్తూరు వివాహం

నెల్లూరుతాలూకా కొత్తూరు (ఇందుకూరుపేట చిట్టు II) వాస్తవ్యులు గునుపాటి వెంకటరమణారెడ్డిగారి కుమారుడు శ్రీ గునుపాటి ఆదిశేషారెడ్డి గారికిని, దామరమడుగు, అడపాల శంకరరెడ్డిగారి ద్వితీయ పుత్రిక సౌభాగ్యవతి రమాకాంతమ్మగారికిని 28-11-52 రాత్రి దామరమడుగులో వధువు గృహమున జరిగిన వివాహ మహోత్సవ సందర్భమున వరుని పక్షమున 'జమీన్‌రైతు' కు విరాళముగ రు 58 లు నొసగిరి.

పై విధముగ విరాళముల నొసగి సహాయపడినందులకు దాతలకు కృతజ్ఞతాపూర్వక వందనములు. దయామయుడగు పరమేశ్వరుడు వధూవరులకు ఆయురారోగ్య ఐశ్వర్యముల నిచ్చి సదా రక్షించుగాక!

—నెల్లూరు వెంకట్రామానాయుడు,
మేనేజింగ్ ఎడిటరు.

జమీన్‌రైతు

5—12—1952 :: శుక్రవారం
శ్రీ నందన, మార్గశిర బహుళ చవితి

రష్యా ధోరణి

కొరియా సామరస్య సాధనకు ఒకమార్గంగా, యుద్ధఖైదీలసమస్యాపరిష్కారానికి, భారతదేశం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రష్యా నిరాకరించడంతో, ప్రపంచశాంతిపట్ల రష్యా చిత్తశుద్ధిని శంకించవలసి వస్తున్నది.

సమితిలోని 54 దేశాలలో అయిదుదేశాలుతక్క తక్కినవన్నీ ఆ తీర్మానాన్ని ఆమోదించినవి. ముందు సంకోచించిన అమెరికాగూడా అంగీకరించింది. కాని రష్యా ఆమోదించలేదు. సరిగదా, భారతదేశాన్ని నిందించి వదిలాడు వారి ప్రతినిధి విషిన్స్కీ.

ఎంతోకాలంగా కొరియాలో జరుగుతున్న రాజీ సంప్రతింపులు ముందుకు సాగకుండా అడ్డగించింది ఈ యుద్ధఖైదీలసమస్య. అలాటి ప్రధాన సమస్య పరిష్కారమైతే, కొరియాలో శాంతిస్థాపన కొంత సులభం కాగలదు. ఆ అభిప్రాయాన్నే భారత ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ సమితిలో స్పష్టంచేసివున్నాడు. కాని దాన్ని పెడచెవినపెట్టి, మొండిగా నిరాకరించడంతో, కొరియాలో యుద్ధం అంతం కావడం రష్యాకు యిష్టంలేదని అనుమానించవలసి వస్తున్నది. రష్యా వ్యతిరేకించిందికాబట్టి

పెళ్లిళ్ల పురాణం

• చిత్రగుప్తుడు

అల్లూరు పెండ్లి

శ్రీ తిక్కవరపు దయాకరరెడ్డిగారికిని, సౌ॥ పొణకా మహాలక్ష్మమ్మగారికిని గత 27 తేది జరిగిన వివాహసందర్భంలో యిప్పుడు నెల్లూరు జిల్లాలోవున్న ఆచారప్రకారం వరకట్నం ముందుగానే చెల్లించలేదట్లున్నా, ఆ పద్ధతి పెళ్లికుమారునివారు ఒప్పుకోక అమ్మాయిని త్రయాణములేని సంకేతంవల్లనే పంపవలసిందిగాని యీ లోపల పంపవద్దు అని చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ పొణకా చంద్రశేఖరరెడ్డిగారికి ఇద్దరు కుమార్తెలు పుత్రసంతానం లేదు. కావున ఆస్తి అంతా యీ యిద్దరుబిడ్డలకే. అందువల్ల యీ అమ్మాయికి యీ వివాహసందర్భంలో ఇచ్చినది రొఖంగాని, భూములుగాని, నగలుగాని లక్ష రూపాయలుంటుంది. రొఖం రు 50,000 లు వరకట్నమని పెళ్లికుమార్తె పక్షంవారి అభిప్రాయము. అదంతా పెండ్లికుమార్తెతో యిచ్చే అరణమేనని పెళ్లికుమారుని పక్షంవారి అభిప్రాయంగా వుంటుంది. అందువల్లనే 50 వేల కట్నమున్న అమ్మాయిలోగూడానే పంపమని చెప్పడం ఏర్పడివుంటుంది.

ఇప్పుడు ముందుగా వరకట్నం చెల్లిస్తేగాని పెళ్లికొడుకు వివాహానికి సిద్ధపడని యీ దినాలలో యీ పెండ్లికుమారుడు పై విధంగా చెప్పడము విశేషమేంకాదా?

* * *

గూడూరు పెండ్లి

అనపల్లి సుబ్బరామిరెడ్డిగారి కుమార్తె సౌ॥ శ్రీలక్ష్మిగారికిని, వారి మేనల్లుడు బండి రామిరెడ్డిగారి కుమారుడు వేణుగోపాలరెడ్డి బి. యస్ సి గారికిని 28 తేది రాత్రి గూడూరు సుబ్బరామిరెడ్డిగారి గృహమున వివాహం చక్కగా జరిగినది. పెళ్లికుమారుడు నీలగిరిలో ప్రభుత్వపు ఉద్యానవనోద్యోగిగా ఉంటున్న గుణవంతుడైన వ్యక్తి.

భోజనాది ఏర్పాట్లు ఆర్భాటాలు లేకుండా చక్కగా వుండవలసిన విధంగా వుండినవి. ఇప్పుడు రెడ్డికుటుంబాల్లో జరిగే వివాహపు విందుల్లో యీ ఒక్కచోటనే టీపార్టీ ఫలాహార్లు లేకుండా జరిగింది. ఇదివరకు మాంసాదులు వాడుకుండి యీ మధ్య అదినిల్పిచేసిన తరువాత దానికి ప్రత్యామ్నాయంగా యీ టీపార్టీ ఫలాహార్లు చేయడం ఆచారమైపోయింది. ఇది అనవసరమని చాలామంది అభిప్రాయం. కాని ఒకరినిచూచి ఒకరు చేస్తున్నారు. ఇక్కడ అట్టివి లేకపోవడంచూచి అందరూ సంతోషించారు. ఏదైనా పెద్దవాళ్ళు ఆదంబరాన్ని తగ్గిస్తే చిన్న కుటుంబాలకు బాధారహితంగా వుంటుంది.

* * *

కొత్తూరు పెండ్లి

ఇది బహుశః దామరమడుగు పెండ్లి అనవలసి వుంటుందేమో. కొత్తూరు గునుపాటి వెంకటరమణారెడ్డిగారి పుత్రుడు ఆదిశేషారెడ్డిగారికిని, దామరమడుగు అడపాల శంకరరెడ్డిగారి ద్వితీయపుత్రిక సౌభాగ్యవతి రమాకాంతమ్మగారికిని గత 28 తేది రాత్రి దామరమడుగులో వధువుగృహమున వివాహము జరిగినది. శ్రీ తెలగాడ గోపాలరెడ్డిగారు మున్నగు పెద్దలంతా విచ్చేసి వధూవరుల నాశీర్వదించిరి.

వివాహాదుల్లో పద్యములరీత్యా వధూవరుల నాశీర్వదిస్తున్నారు కవీశ్వరులు. కొన్ని పద్యాలు మహోదాత్తంగా వుంటున్నవి. వాటిని ప్రకటించమంటే మొగమాటంచేతనే గాని రుచికరాన్ని బట్టి కాదంటావున్నది. ఇక్కడ కన్యశ్రీ అభిరామ పద్యాలు అతని గ్రాహ్యకంఠంతో పాటే ఎవరికైనా రుచికరంగావున్నవి. అయితే సందర్భం చిక్కనందున యీపద్యాల్లోనే తనకు పెళ్లికుమారుని కీడుప్రపట్లగల వాత్సల్యాభిమానాన్నిగూడ యిక్కడే చూపించాడు. కన్యశ్రీ కవికౌలాల దినదిన ప్రవర్ధమానమవుతున్న దశేదానికి యీపద్యాలు తార్కాణంగావున్నవి.

అల్లూరువివాహంలోని ఉండేల పద్యాలలో "పూలరంగేన" నిర్మించడం మనోహరంగా వుంది.

★ ★ ★

శ్రీ గునుపాటి వెంకటరమణారెడ్డిగారి కుమారుడు ఆదిశేషారెడ్డిగారి వివాహసందర్భంలో కన్యశ్రీచే రచింపబడ్డ పద్యాలు దిగువ యిస్తున్నాము. స్థలాభావంచే ఉండేల వగైరాలవి యివ్వలేకపోతున్నాము. అవి మరువారం

—సం. జ. రై.

పరమ పునీత జీవన విభాభూషా
 సుశీలతామహనీయ శేషమాంబ
అడుగులో అడుగుగ ఆత్మలో ఆత్మగా
 వినుగొల్పె జానకీజననివోలె
చిలుకగోర్వంకల చిన్నారిదాంపత్య
 మునబూచె కమ్మని పూలరాశి
ఆపూలవిరజాజి ఆదిశేషారెడ్డి
 అతులవిద్యామనీషాంచితుండు
కొమ్మ కొమ్మలలేని పూరెమ్మ యీమె,
భద్రలక్షణ సుషమావిలాసిమూర్తి
యీ రమాకాంతదేవి నీయిల్లువేరె
కోడలుగ;నింక నీకేమికొరత వొమ్మ!

★

మహితతర ప్రమోద మధుమాన
 వనేందిర గజ్జెగట్టి నే
తృహిత విలాంత లాస్యమున
 రంజిలజేయ సుమంగళ ప్రభా
మహమున విశ్వమైదవములకా
 హావణిల్లు; దనంత భోగవా
ర్లహరుల దొప్పదోగుచు చిరంబు
 వధూవరులారః మీరికన్,

★

ఏవారో గునుపాటివంశమున
 వెంకటే విశ్వకీర్తి ంచిరా
గానమ్ముల్ ప్రతిధ్వనించినవి
 సత్కావ్యమంజాత్యర్థ సం
దోహర్యాధ్యయనమ్ము దివ్యకవితా
 తూర్యమ్ము వేదమ్ములై
యీ నీయింట ధ్వనించుచుండినవి
 నాడే సంస్కృతాంధ్రగమ
జ్ఞానజ్యోతి రవంతదీపితి
 వికాసమ్ముల్ ప్రదీపించు మీ
'ఏనాదయ్య' హయాములో:
 అపుడె మీయావంశ పావిత్రి ఆ
శ్యాసందమ్మున గజ్జెగట్టినది
 నాట్యమ్మాడ; మీ యింటిలో
ఆ నాట్యమ్మది ఆగబోవనిక
 విశ్వవ్యాపించదై శ్వర్య సం
తానమ్మూర్తివి పద్మకోరణమురా
 రాసిల్లు వేమేండ్లు; వం
శానకా కీర్తి విల్పబుట్టితిరి
 సన్మార్గ ప్రదీపిజీవనా
దీనప్రాంతులనీపు, నీ యనుజా
 దార్మియ ప్రియంబావుకుం
దౌ విర్గర్ష్యుడు సుందరయ్య!
 ఇక పేలా శంక మీ కీర్తికిన్,

జిల్లాలో వర్షం

నెల్లూరు తాలూకాలో పల్లెపల్లి ప్రాంతం రెండుపదున్ల వర్షం వుంటుంది. పైపాడు, కొడూరు ప్రాంతంలో అరపదును కురిసింది. ముదురుపైర్లకు కొంతవుపకారి.

సూళ్ళూరుపేట ప్రాంతంలో మూడుపదున్ల వర్షం కురిసింది. పైర్లుయింతకుముందే ఎండిపోయి చాలాకాలం కోసేసివున్నందువల్ల వర్షంకురిసి నిరుపయోగమయింది. చిన్నమాల, అన్నమేడు, కోట పోలూరు, సూళ్ళూరుపేట వగైరా ఏటికాల్వలు వున్న చోట మాత్రం కొంతవుపయోగం.

నాయుడుపేటలో మూడుపదున్ల వర్షం. స్వర్ణముఖిలో కొద్దిగా నీళ్లుపారినవి. పెంచలపాడు, యిల్లనీరి, చిట్టమూరు మల్లాం వగైరా గ్రామాలు పూర్తిగా ఎండిపోయినవి. అచ్చట కొన్ని చెట్టుకూ ఈవర్షం అనుకూలం. నాయుడుపేట పడమర నిమ్మతోటలక్రింద వుండు చిన్నమాల, కుంబూరు, అన్నమేడులలో అర్ధకంట పండగలదు. చెరువులకు మాత్రం నీరు రాలేదు.

మూడున్నర పదునువర్షం పెంటగౌలకు పండవచ్చు.

రాపూరుతాలూకా సైదాపురం ప్రాంతంలో రెండుపదున్లలోపు వర్షం. వర్షానికిముందే పైర్లు ఎండిపోయినందున వుపయోగపడకుండా పోయింది. రేగడ భూముల్లో కొన్ని అర్ధకంట పండగలవు. గ్రిద్దలూరు, రాపూరు చెరువులకు కొద్దిగా నీరువచ్చింది.

ఆత్మకూరుతాలూకా తాటిపర్తి ప్రాంతంలో వర్షంలేదు. తాటిపర్తి, సేదురుపల్లి, వల్లపాలెం, అక్కుదారిపాలెం చుట్టుపట్ల మొ॥ ఉల వర్షాలకు పెట్టిన మెంటలగౌలకు ఎండిపోయింది. 20 సంవత్సరాల ఇవతల ఈ దుర్భరస్థితిలేదు.

ఉదయగిరి తాలూకాలో సుమారు రెండు పదున్లవర్షం కురిసింది. ఈ వర్షంవల్ల మెట్ట పైర్లుమాత్రం కొంత ఫలించవచ్చును. దీనివల్ల క్షామతీవ్రత ఏమాత్రం తగ్గదు.

ఆత్మకూరుతాలూకాలో 1½ పదునువర్షం. కొన్నిటి తప్ప మరిదేనికి వుపయోగంలేదు. వరి పైరుకు ఏ మాత్రం వుపకరించదు.

కనిగిరితాలూకాలో వర్షం లేదు.

ఇక నైనా దాన్ని అనుసరించకతప్పదు.

పెండటం తీర్మానం ప్రవేశపెట్టబడ్డప్పుడు, తీర్మానం ఆమోదించడంతో ఈడ్‌కా వార్త పత్రికలు గమనించదగివున్నాయి. ఇటు పశ్చిమరాజ్యాలుగాని, అటు రష్యా కూటమిగాని, ప్రవేశపెట్టేతీర్మానాలు ఆమోదింపబడవు కాబట్టి, ఒక ఆసియా రాజ్యం ముందుకొచ్చి పరిష్కారమార్గం సూచిస్తున్నప్పుడు, దాన్ని బలపరచడం వుచితమని ఆయన అన్నాడు. అందులో ఎంతో సత్యమున్నది.

కొరియాలో హృదయపూర్వకంగా శాంతిని కోరుతూ ఇండియా ఆతీర్మానాన్ని ప్రవేశపెట్టింది. కాబట్టే రష్యావాన్ని నిరాకరించినా తరువాత చైనాతో మంతనాలుసాగిస్తున్నది. ఇండియా ఆశయాన్ని, కృషిని చైనా ఈనాడు గాకపోయినా, మరొకప్పుడైనా గుర్తించకపోదు. కాని రష్యా బుద్ధిపూర్వకంగా గావించిన ఈవ్యతిరేకతనుమాత్రం శాంతికాముకులు విస్మరించలేరు.

'పుట్టిల్లు' రాజారావు, వి. యస్. రెడ్డి వ్యవహారం

వి. యస్. రెడ్డి తెలియజేసిన వివరములు



'దాసరి' లక్ష్మీరాజ్యం, ప్రొత్త నటుడు చలం.

★ తాజాకలం ★

● కమలా పిక్చర్సు తోటరామయ్య కాంబినేషన్లో నిర్మించబోయే చిత్రానికి దర్శకుడు, సినిమాటోగ్రఫర్, మ్యూజిక్ డైరక్టర్లను ఖరారు చేశారట. ఈ చిత్రానికి కథ, మాటలు - పాటలు కొండమూరి గోపాలకృష్ణ.

● వి. బి. కొండా ప్రసాద్ నిర్మించిన జ్యోతిచిత్ర వారి 'రాజు-పేద' చిత్రం ఆగస్టు 15 న విడుదల కానున్నది. దీనికి పాటలు వ్రాసినవారు, పదిపాటలకు బాణీలు కట్టినవారు, ఎవరో కాదు, మన 'రాజు' గారే.

● 'ఆకలి రాజ్యం' అనే చిత్రంలో పనిచేసినవారికి బ్యాంకు స్టాఫ్ ప్రైజులంటి దానిని బహూకరిస్తున్నట్లు కీర్తిశేషులు కె. వి. రెడ్డి గారి అబ్బాయి ప్రకటించాడు. ఈ చిత్రంలో ఎవరెవరికి ఏ ఏ ప్రైజులు లభించాయో, ఇది చదివి కనుక్కోమని, అందుకని వీలు లేదు.

● తెలుగు చలన చిత్రోత్సవములలో ఆరుగొలుసుల మనిషిలకి ఉత్తమ చిత్రం "యుగపురుష" పెద్దాపురం లో మళ్ళీ వేయండని - ఎంతోమంది కోరుతున్నారు. అందుకనే ఈ చిత్రం మళ్ళీ ఆగస్టు 15 నుండి ప్రదర్శింపబడుతుంది.

● ఓ.వి. ప్రొడక్షన్స్ వారు మొట్టమొదటి సాంఘిక చిత్రంగా నిర్మించబోతున్న, "కొత్తకాపురం" కథా చర్చలు పూర్తి అయినవి. ఈ చిత్రం ఆగస్టు 15 వ తేదీన ప్రారంభమై డిసెంబర్ 1953. ప్రారంభంలో ఆరంభం అవుతోంది.

● జానపద కథలలో "పెద్దాయి పెద్ది" అనే కథను చిత్రం తీయాలనే కోరిక నిర్మాత - దర్శకులు వి. రామారెడ్డి, ఎ. ఎస్. ప్రకాశ్ లకు ఎంతో కాలంగా ఉన్నది. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు ధరించడానికి ఎన్. టి. రామారావు, జమున, కాంతారావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, సూర్యకాంతం, రాజబాబు మొదలగు ప్రముఖులు అంగీకరించారు.

● ఎన్. ఎ. టి. ఫిల్మ్స్ వారి 'పాండవ వనవాసం' చిత్రం ఆగస్టు 15 వ తేదీన విడుదల కానున్నది. ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, అంజలీదేవి, సావిత్రి, జమున, రేలంగి, రమణారెడ్డి, ఎస్. వి. రంగారావు, గిరిజ, సూర్యకాంతం, రాజసులోచన, రాజబాబు మొదలగు ప్రముఖులు నటించారు. ఈ చిత్రానికి సంగీతం ఘంటసాల వారు సమకూర్చారు.

● ఎ. వి. ఎం. వారి 'పెద్దమనుషులు' చిత్రం ఆగస్టు 15 వ తేదీన విడుదల కానున్నది. ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, అంజలీదేవి, జమున, రేలంగి, రమణారెడ్డి

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

ఏ. సి. సన్మానము

ఈ సాన్మానానికి పెరుగుతున్నది అంటే ప్రజా సేవపట్ల అతని సునిశిత బాధ్యతను హెచ్చిస్తున్నదన్నమాట. జ్ఞప్తిపరుస్తున్నదని భావము.

ఆంధ్ర పారిశ్రామికాభిమాని, కాలూ కాలోక్త మునిసిపాలిటీ రాజకీయాలలో నే వృద్ధత్వాన్ని పొందిన అన్నదేవుల గోవిందరెడ్డిగారు యీ 2 తేదిన తిరుపతిలో ఏ. సి. సుబ్బారెడ్డిగారికి టీపార్టీ ఇచ్చారు. ఈ విందుకు తిక్కవరపు రామిరెడ్డి, బి. రామస్వామయ్య, మున్నగు పెద్దలు హాజరైనారు. రామస్వామయ్యగారు ఏ. సి. సుబ్బారెడ్డిగారిని అభినందిస్తూ ఇంగ్లీషు వ్యాఖ్యానించారు. గోవిందరెడ్డిగారు సుబ్బారెడ్డిగారి వేదమ ప్రకటించి ఆశీర్వదించిరి.

మన యింట్లలో యీ చిన్న సమావేశాల్లో కూడ యింగ్లీషును మానివేయకుండడం ఆంధ్ర రాష్ట్రంపట్ల పెక్కుసంశయాలకే కవలసుకుంది. పెనక ఆంధ్రభాషాభిమాని సమాజంవారు తమ నోటీసులో యింగ్లీషులో వేసి తమ భాషాభి మానాన్ని వెల్లడించేవారు - నిరంతరం ఆంధ్ర రాష్ట్రానికి ఆందోళనజేస్తు బెంగాలీ బాబును ఆంధ్ర ప్రతినిధిగా కృష్ణాజిల్లా నుంచి పంపిన కమ్యూనిస్టులయారిరి. ఎప్పుడెయ్యా మనమింకా మేలుకునేది?

మాఖ్యమైనమాట మరవాను: ఏ. సి. రెడ్డి గారు సమాధానమిస్తూ మంచినీటినిగూర్చి ఎక్కువశ్రద్ధ వహిస్తానని చెప్పడం గమనించ తగినది. 50 సం॥నుండి నీటి కన్నుచెల్లిస్తూ కొళాయినీటికి వాచిపోతున్న మాగతో ఉన్నగు పొయిలకు యీమాట కాదంబ్రీర్ త్రాగినట్లుంటుంది. ఇది తెలిసిమున్సిపాలిటీ పెంటలది నాధత్వాలేదని ప్రాంతీయమైన బృందావనం (బృందావనం అంటే ఆసిర్లతో రంగలని వుక్కగూడ పెంటవదనిఅర్థము) యింట్లో దుల వారికి అమృతజలపానం చేసినట్లుంటుంది. అయితే ఏ. సి. రెడ్డిది కృషేగాని యిక్కడ మునిసిపాలిటీ పెండలం శానిటరీ యింజనీరు వరకుగల అధికారులన్నీ కదలినపుడే ఆకృషికి ఫలితం ఏర్పడగలదు. కాబట్టి భగవంతుని తోడ్పాటుగూడ అవసరమే!

బుచ్చిలో

కొనకబడిన జాతులవారి యూనియన్ మాత్యన శ్రీ ఏ. సి. రెడ్డిగారికి డిసెంబరు 4 రాత్రి పెద్దయెత్తున విందుగావింపబడింది.

సత్కారసభకు పార్ల యాదాదయ్య అధ్యక్షత వహించారు. శ్రీ పుత్తేటి సుబ్రహ్మణ్యాచార్యులుగారు వినతిపత్రాన్ని చదివినారు. శ్రీ హైదా, రేబాలరెడ్డి, మహబూబ్‌ఖాన్ గారలు రెడ్డిగారి గుణగణాలనుగూర్చి ఉపన్యసించిరి.

శ్రీ సుబ్బారెడ్డిగారు సమాధానం చెబుతూ, ప్రత్యేక ప్రత్యేక సంఘాలు యేర్పడడంవల్ల, తెలంగా అనైక్యత వంధవించి భావిపురోభి వృద్ధికి నిరోధకం కాకమ్ము గాన భారతజాతి అంతా ఒక సమాజంగా తరిగదిస్తూ తేశాభ్యుదయానికి కృషిచేయడం వాంఛనీయమని ఉద్బోధించిరి.

పొట్టి శ్రీరాములుగారి ప్రాయోపవేశము

ఆంధ్రరాష్ట్ర సాధనకై శ్రీ పొట్టి శ్రీరాములుగారు జరుపుతున్న ప్రాయోపవేశ మునకు సానుభూతిగా 3 తేది పల్లూరులో పార్టీలకతీతంగా ఆ సాయంత్రం సభలో ఆంధ్ర ప్రజల భావాభివృద్ధికి శ్రీరాములుగారి ప్రాణ ములు అత్యంతావశ్యకమైనందున వారి దీక్షపట్ల సానుభూతి తెలుపుతూ ప్రాయోపవేశమును విరమించ వలసిందిగా ప్రార్థిస్తున్నాం. మద్రాసు నుతో కలిసిన ఆంధ్రరాష్ట్రాన్ని గాని, అది సాధ్యంగానియెడల మద్రాసునుండి వేర్పాటుచేసి కమీషను కింద పేర్పాటుచేస్తూ తక్కిన రాష్ట్రాన్ని ప్రత్యేకంగా గాని యేర్పాటు చేయ మనితోరుతూ తీర్మానించిరి. పనుమూరు, హైదా, రేబాలరెడ్డి, మున్నగువారు సభలో మాట్లాడిరి. పొట్టి శ్రీరాములుగారి ప్రాయోపవేశంకంటె, రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు తెలుగులో మాట్లాడడమే విశేషము!

యువ సాహితీసమితి

సింహపురి యువ పత్రికా రచయితలు 30 తేది సమావేశమై యువ సాహితీసమితి అను సంఘమును స్థాపించిరి. దీనికి ఎ. నాగసింహం గారు అధ్యక్షులుగను, పీర్‌ఖాన్ గారిని కార్యదర్శిగను యెన్నుకొనిరి. యువరచనల ప్రోత్సహించడం సాహిత్యపుభూల దీని ముఖ్యోద్దేశ్యములన్నారు.

రావుసాహెబుపైనకేసు

రెడ్‌క్రాస్‌సొసైటీ కార్యదర్శిన్నీ, క్షయ వ్యతిరేకలీగ్ సెక్రటరీ అయిన రావుసాహెబ్ మందరావు సుబ్బయ్య శెట్టిగారిపైన 1952 సంవత్సరమునకు లైసెన్సులేకుండా ఆ తొలి నియంసత్వ (అమ్మినందుకు జుడిషియల్ డిస్ట్రిక్టు మేజిస్ట్రేటుకోర్టులో 28-11-52 తేదిన కేసు పెట్టబడి 15-12-52 తేదీకి వాయిదా వేయబడినట్లు తెలుస్తున్నది.

హరిజన సంఘం

మహాత్మ గాంధిగారు 20 సంవత్సరాలనాడు స్థాపించిన హరిజనసేవాసంఘమునకు ఆంధ్ర సెక్రెటరీగా రిటైర్డు పోలీసు ఇన్‌స్పెక్టరు సి. యస్. గుప్తగారిని నియమించినారు. వారు కనిగిరి హరిజనుల అభివృద్ధికొరకు పనిచేయుచున్నారు. ఈ కార్యక్రమమునకు కొంత భారతసంఘంవారు విరాళమిచ్చినను మరికొంత ద్రవ్యము కావలెనని విజ్ఞప్తిచేస్తున్నారు. ద్రవ్యము పంపదలచినవారు సి. యస్. గుప్త - దర్గామిట్ట - నెల్లూరు అడ్రసుకునకు పంపిన వారికి చేరగలదు.

గీతా సత్రయాగం

7-12-52 నుండి 27-12-52 వరకు ప్రతి రోజు ఉదయం నెల్లూరు సంతపేటలో స్వర్గీయ దువ్వూరు నారాయణరెడ్డిగారి గృహమునందు శ్రీ శంకరానంద స్వాములవారిచే గీతా పారాయణము జరుగును.

ప్రతిసాయంత్రము 6 నుండి 8 గంటలవరకు పురమందిరమున శ్రీ నిత్యానంద స్వాములవారి అధ్యక్షతన పూజ్యపాదులు శ్రీ శంకరానంద స్వాములవారు హిందీలో గీతాతత్వమునుగూర్చి ఉపన్యసింతురు. ఆచార్య శ్రీ రామకృష్ణబ్రహ్మ చారిగారు ఆ ఉపన్యాసమును తెనుగులోకి అనువదింతురు. ఆస్తికజిజ్ఞాసువుల కెల్లరకు యిది మంచి తరుణము.

రెడ్‌క్రాస్ సొసైటి

గత 29 తేదిన కలెక్టరువారి ఆధ్వర్యమున జరిగిన సభలో రెడ్‌క్రాస్ సొసైటీ-నెల్లూరు బ్రాంచిని పునరుద్ధరించిరి. 1953 సంవత్సరమునకు యీ క్రింది వారిని కార్యవర్గమునకు యెన్నుకొనిరి. కలెక్టరు అధ్యక్షులు. ఏసుగు సుందరరామిరెడ్డి గారు ఉపాధ్యక్షులు - కార్యదర్శి కోశాధిపతి డాక్టరు హ్యాకరాక్. మరి యేడుగురు సభ్యులను యెన్నుకొనిరి.

పంచాయతీ ఎన్నికలు

నెల్లూరు తాలూకాలో ఇది కేతవల్లి 13-12-52, వక్కవల్లి బిట్ 1 (తిక్కవరప్పాడు) 16-12-52 కల్లూరుపల్లె 18-12-52 తేదిలను పంచాయతీ యెన్నికలు జరుగును.

అధికారవర్గము

తాసిల్దార్లు

శ్రీ ఆర్. కృష్ణమూర్తిగారు కోవూరు; పి. గోవిందరాజులునాయుడుగారు ఆత్మకూరు; షేక్ దస్తగిరిసాహెబ్ గూడూరు; వేపకొమ్మ శ్రీరాములుగారు దర్శి తాసిల్దార్లుగా నియమింపబడిరి.

సరద్దార్

పి. మల్లిఖార్జునరావుగారిని జిల్లా వెల్‌ఫేర్ ఆఫీసరుగా నియమించి వీరిస్థానంలో సి తేకల్ గారిని వేసిరి. మల్లిఖార్జునరావుగారు సజ్జనుడు, నిష్పాక్షిక, నిర్మల, నిర్గర్వంతో ప్రజాభిమానాన్ని చూరగొన్న పెద్దమనిషి. నాలుగుకోట్లల్లో రాష్ట్రీయుస్తారు. వీరి ఆఫీసుగూడ కలెక్టరువారి క్రింద భాగంలో వుంటుంది. తేకల్ గారు మా వందరికీ చిరపరిచితులే.

గోపాలరెడ్డిగారి సంచారం.

6-12-52

కావలి	సాయంత్రం 6 గం.

7-12-52

పాదూరు	ఉదయం 10-30
బోట్లగూడూరు	మధ్యాహ్నం 12-0
	విశ్రాంతి
కోడిగుంపుల	మధ్యాహ్నం 3-0
గుంటుపల్లి	విశ్రాంతి
పెదయార్లపాడు	సాయంత్రం 6-0
	రాత్రి విశ్రాంతి

8-12-52

పెదచెర్లోపల్లి	ఉదయం	8-0
పెద అలవలపాడు	"	9-30
ఏరువారిపల్లె	"	10-0
వనిగిరి	"	11-0
	విశ్రాంతి	
పామూరుతునిపాడు	మధ్యాహ్నం	2-30
హాతీపురం	"	3-0
తిమ్మారెడ్డిపల్లె	సా॥	4-0
వేములపాడు	సా॥	5-0
చినమనగుండం - గొట్లగట్టు		
పొతవరం గార్తిమాలమీదుగా		
పొదిలి	రా॥	8-0

9-12-52

మర్రిపూడి - సన్నమూరు - చిమట - శావెళ్లె - ఎర్రూరు పెలంపల్లిమీదుగా

పొదిలి	మ॥	12-0
దరిశి		3-0
చందలూరు		4-0
మరిచేడు	సా॥ 6 విశ్రాంతి	

10-12-52

తేవళ్లం.దర్శిపేడివారిపాలెం	ఉదయం	
ఈదరవారిపాలెం	మధ్యాహ్నం విశ్రాంతి	
గుంటూరునకు	రాత్రి	10-0

రేషన్ డిపోలు

శ్రీకాళహస్తి జిల్లానుండి వచ్చిన బియ్యం రేషన్ డిపోలకు జారీచేశారు. ధర సేరు 1కి రు 0-11-1 లు. దగ్గర బియ్యమైతే వరిసుగా వుండునుగాని దూరాభార మనుటవలన యింత ధర పెట్టవలసి. స్థానికంగావున్న యాత్రకేసరి బియ్యం 9 అణాలకు అమ్మదానికి అవకాశ ముండగా శ్రీకాళహస్తి బియ్యం సేరు 0-11-1కి అమ్మడం అక్రమంగా వున్నది.

జిల్లాలో నిన్న 30 తేది కార్తీకపౌర్ణమి వర్షంతో చలిగాలి హెచ్చుగానే పంచుకుంది. కాబట్టి యిక్కడగూడ రేషన్ పద్ధతిన ప్రొక్యూర్ చేసి రేషన్ డిపోల్లో తక్కువధరకు అమ్మేటట్లు చేయడం అత్యంతవసరము. ఈ విషయాన్ని రాఘవయ్యగారు మద్రాసులో ఫుడ్ సెక్రెటరీకి సూచించారు.

టవున్ చోరీలు

26-11-52 రాత్రి సంతపేటలో రెంగ మెన్ యింటిముద్దెనిగూడ ఎక్కడ తాళాలు పగులగొట్టి నగలు వగైరా సుమారు 3 వేల రూపాయల సొత్తులు అపహరించిరి. ఈ వ్యాజ్యం యింకా దొరకలేదు.

నెల్లూరుబజారు

పాతమొలగొలుకులుపుట్టి 1కి		447-8-0
క్రొత్త తెల్లకేసర్లు	"	350-0-0
క్రొత్త ఎర్రకేసర్లు	"	350-0-0
జి. బి. 24 క్రొత్తవి	"	375-0-0
	నుండి	400-0-0
రాగులు		లేవు
జొన్నలు	"	600-0-0
సజ్జలు	"	650-0-0
వులవలు	తూము 1కి	30-0-0
పిల్లిపెసలు	"	28-0-0
పచ్చపెసలు	"	28-0-0
నల్లపెసలు	"	30-0-0
మినుములు	"	32-0-0
కందులు	"	28-0-0
నువ్వులు	"	32-8-0
చింతపండు	మ1.కి	6-14-0
	నుండి	7-0-0
బెల్లం	"	5-10-0
	నుండి	5-14-0
కారమిర్చి	"	18-0-0
మాగి	"	15-0-0
బియ్యం యాత్రవి కట్ట		45-12-0
" తెల్లవి	"	57-8-0

బజారులో కొలతలు సరిగాలేక కొలత మానాలు పోలీసులు చెక్ చేయవలెను.

శ్రీరాములుగారి నిరాహారదీక్ష

ఆంధ్రరాష్ట్రావతరణకు శ్రీ పొట్టి శ్రీరాములుగారు గావిస్తున్న నిరాహారదీక్ష ఈ రోజుతో 48 రోజులు నిండుతాయి. వారి పరిస్థితి చాలా ప్రమాదకరంగావుందని డాక్టర్లు ప్రకటించారు.

ఉపవాసం విరమించమని అన్ని వర్గాలనుండి, అన్ని మూలలనుండి విజ్ఞప్తులు వస్తున్నవి.

ఈ రాష్ట్ర సమస్యనుగూర్చి చర్చించుటకు 7 తేదిన మద్రాసులో ఒక సమావేశం జరుగనున్నది.

యస్. జి. ఆచార్య నిధి

గత వారంవరకు	208-0-0
శ్రీ బెజవాడ గోపాలరెడ్డి	58-0-0
కరణం రామమూర్తి	25-0-0
మొత్తం	291-0-0

యిందులో వసూలు అయిన మొత్తం రూ 231 లు; వాగ్దానాలు రూ 60 లు.

చిత్రసమీక్ష ★★★

ప్రేక్షకులను ఊపగలిగిన కథతో నిర్మాణమైన 'దాసి'

బాక్సాఫీస్ డైరెక్టర్లలిస్టులో రంగనాథదాస్ పేరు తగిలించివేయవచ్చు

నిర్మాత : లక్ష్మీరాజ్యం
డైరెక్టర్ : రంగనాథదాసు
మాటలు : కథ : వి. సదాశివబ్రహ్మం
పాటలు : ఆచార్య ఆత్రేయ

ఛాయాగ్రహణం : కె. హామ్ - బాలు. మారి. యన్. టి. రామారావు, యస్. వి. రంగారావు, రేలంగి, శివరావు, చలం, లక్ష్మీరాజ్యం, శాంతకుమారి, కనకం, వసంత, సూర్యకాంతం నటించారు.

కథ: మాటలు: పాటలు

సదాశివబ్రహ్మం మన ప్రేక్షకులకి బలమైన ఇతివృత్తాన్నే అందించారు. ఇంత కొత్తదనం ఉన్న కథ ఈరోజుల్లో ప్రేక్షకుడి కళ్లకి కరువైపోయింది. ప్రేక్షక మన స్తత్వాన్ని ఊపగలిగిన యీకథకి ట్రీట్‌మెంటు, లోతులేకుండా చూసింటే, ఎంతో బాగుండివుండును. కరుణ, శోక ప్రధానమైన యీ యితివృత్తం సెల్యులాయిడ్‌లో చక్కగానే రూపొందింది. ఇది ఒకదాసీయొక్క హృదయవిదారక గాథ. తన యజమానురాలికోసం, తన కడుపున పుట్టిన పాపని యిచ్చేసి, భర్తకి దూరమై, దిక్కులేని ఏకాకి అయి జీవితాన్ని సాగించిన యీదాసికథ — బలవంతంగా సుఖాంతం చేయబడడం శోచనీయం. సన్నివేశాలు బాగున్నా — కథకి అతికినట్లున్నాయి కాని సహజత్వాన్ని స్థాపించుకోలేకపోయాయి. సుబ్బన్నే చంపే ప్రయత్నంకోసం, దుర్గిరామయ్యల్ని రేపు ప్రయాణం చేయించడం; సుబ్బన్ని బతికించడం కోసం, అతనితల్లి లక్ష్మిని ఆ యేరుదగ్గరకి రప్పించడం; డాక్టర్ దీనదయాళ్ లక్ష్మిని అమాంతంగా తనయింట్లోనే ఉండిపొమ్మనడం; మొదలైన సన్నివేశాలలో ఒక్క అసహజత్వం గూడుకట్టుకొని కూర్చుండిపోయింది. డైరెక్టర్ ప్రసాద్ లాంటివర్క శ్రేష్ఠకుదిరింది — ఈచిత్రంలోనిసన్నివేశాలు కృత్రిమంగా కనిపించడంబాధపడాల్సినవిషయం. సదాశివబ్రహ్మం రాసిన డైలాగులు బాగానే ఉన్నాయని చెప్పుకోవచ్చు. కరుణ, శోకరస ప్రధానమైన సంభాషణల రచనలో ఇంకా ఆయన కొంచెం బరువుగా చెక్కడం అవసరం అనిపించింది. ఆచార్య ఆత్రేయ పాటలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఆ పాటల రచనలో పాటవం కనిపించలేదు. థర్డ్‌రేట్ రైటర్ రాసినట్టున్నాయవి.

టెక్నిక్

దాసి సినిమాటోగ్రఫీని ముఖ్యంగా టెక్నిషియను నిర్వహించినందుకల్లే వనుకుంటాను, ఈజెకాగాలేకుండాపోయింది. అట్లా అన్నానని ఛాయాగ్రహణంలో ఈ చిత్రం పూర్ గా ఉండకుండాలేకి. హాండ్ కొన్ని సన్నివేశాలలో నిర్దుష్టంగా లేకపోయింది దుందుగుణ్ణా మన్నవ్వడం దీన్ని యసం బాగా గమనించవచ్చు. దీన్ని కొంచెం అట్టిస్తు లోతుగా భావించడం పద్దు. అలా అనుకోవడం పొరపాటు. ఇది కర్టగ్రహాణంలోని అశ్రద్ధని తెలియచేస్తుంది. రంగనాథదాసు దర్శకత్వం — అందులోనూ మొదటి చిత్రాన్ని 'హిట్' చెయ్యడం మెచ్చుకోదగ్గ విషయం. బాక్సాఫీసు డైరెక్టర్ల లిస్టులో రంగనాథదాసు పేరు తగిలించెయ్యొచ్చు. ఈ చిత్రానికి- మ్యూజిక్ ఏమాత్రం రంజకంగావున్నా — ఎంతో ఎఫెక్టివ్‌గా తెర్పివుండేది. శేట్ సుబ్బరామన్, దక్షిణామూర్తిగార్ల సంగీతదర్శకత్వం చిత్రానికి ఏమీ ఉపకరించలేకపోయింది. పాప్యులర్ సాంగ్సు ఏమాత్రం అందినా 'దాసి' చిత్రం ఇంకా బ్రహ్మాండంగా పోయుండేది. మాటిక్యం ఎడిటింగ్ కథాగమనాన్ని పరిగెత్తించలేకపోయింది.

నటన

దాసిగా లక్ష్మీరాజ్యంహృదయాల్ని కదిలించేట్టు నటించింది. శోకం, కరుణ ఆమెముఖంలో బాగాపలికాయి. సంపన్న గృహిణిగా శాంతకుమారి దర్జాగా పోషించింది. లేడీడాక్టర్‌గా సూర్యకాంతం చమక్‌గా నటించింది. వసంత తొలిప్రయత్నం ఫరవాలేదు. పెద్దమూర్దని అంటిస్తే అంతా ఒక్కసారి మింగలేక కొంచెంకొంచెం తిన్నట్టే. వసంత, చలం అంతటివరకైన పాత్రల్ని పెంయ్యలేక పోసినట్టనిపించారు. వారు వర్ధమానులై వర్ధిల్లుతారు. సీత చిన్నపాత్రకైనా మెరుపులా మెరిపించింది. కనకం దుర్గిగా, కర్నెన్ మిస్ దులారీగా కొంచెం అతిగా నటించిందనిపించింది. యన్. టి. రామారావునటన రంచిస్తాయిని అందుకొంది. డీడీపీకి దగ్గరనుంచి, అంగీ వడకవాళ్ల రామారావు చక్కగా సహజత్వానికి రూపులు దిద్దారు. యస్. వి. యస్. రంగారావు పాత్రోచితమైన ప్రదర్శనాన్ని యివ్వగలిగారు. నాటక కంపెనీ మేనేజరుగా శివరావు హాస్యం ప్రేక్షకుల్ని చప్పట్లు కొట్టిస్తుంది. రేలంగి కొత్తపోకడలో సింపుల్ హ్యూమర్‌ని అందించారు.

అభినందన

నిర్మాత రాజ్యం హిట్ అయే చిత్రాన్ని నిర్మించి, చాలామంది నిర్మాతప్రొడ్యూసర్లకంటె మెరుగని పించింది. రాజ్యం భవిష్యత్తు లేనర్ తొలిచిత్రాన్నే చక్కగా నిర్మించినందుకు అభినందిస్తున్నాం. నిర్మాత రాజ్యం- మనకి యింకా చక్కని చిత్రాల్ని అందివ్వగలుగుతుందంటే ఆశ్చర్యపడక్కర్లేదు. —మల్హార్

క్షామం

(4 వ పేజీ తరువ)

కొన్నిచోట్లమాలాని. పెంచలేదు. జరిగినైన పోతున్నవి.

చెరుకూరు చెరువుక్రింద పొలాలలో ఖరీసిన వర్షాలకు వరిపైరు పెట్టినగాని, పెరిగేటందా, ఏటివన నీటులేక వాడిపోతున్నది. కరువులను మేతలేక పశువులను పశ్చిమంటున్నారు జొన్నలను, పాలులను; అతి తక్కువ ధరలకు అమ్మకొంటున్నారు. జొన్నలు, సజ్జలు రూ 550/-లు అమ్ముతున్నవి. అవికూడా దొరకడంలేదు. ప్రభుత్వం ఈ కరువు తీవ్రతను గమనించి, ఒక గంజికేంద్రం పెట్టి, మా బాధ తీర్చవలెను.

—ఇప్పగుంట పెద్దారెడ్డి.

దేవరాయపల్లెఫిర్కా

ఆత్మకూరుతాలూకా దేవరాయపల్లెఫిర్కాలో అనంతసాగరం చెరువుక్రింద, 2500 యకరాలు పొలంగొలుసులు పండుతుండని, నీరు సమృద్ధిగా వున్నదని, దుర్వినియోగం చెయ్యకుండా రైతులు జాగ్రత్తపడితే యీ చెరువు క్రింద రెండవ కారుకూడా పండుతుందని, రేవూరులో పొలంగొలుసులంతా పండుతుందని, దేవరాయపల్లె, చెరువుపల్లె, అనంతసాగరం, రేవూరు గ్రామాలలో మొత్తం మూడువేల యకరాలకు అయిదువేలపుట్ల ధాన్యం పండవచ్చునని, ఆ ప్రాంతాలలోని రైతులు సమృద్ధిగా చెబుతున్నారు.

నెల్లూరు మునిసిపాలిటీవారి ప్రకటన

ఇందువలన యావన్మందికి తెలియచేయడమేమనగా:

(1) కృష్ణాపట్నంరోడ్డు రబ్బిష్ డిపోలక్ష 2 ఎకరముల భూమి 1-1-53 నుండి 31-12-53 వరకు సాగుబడి చేసుకోనవలెను.

(2) మూలపేట కొండదిన్నెలక్ష వుండు C. A. S. నె 360 రు భూమిలో 861 చ. అ. భూమి 1-1-1953 నుండి 31-3-1953 వరకు వుపయోగించుకొను హక్కు.

(3) నెల్లూరు చెరువులక్షవుండు పాత కోట గేటు వుండు స్థలము.

(4) శ్రీనివాసపురంలో S. F. నె 25 రు గల స్థలం 2263/4 చ. అ. కైవాల్యంగలస్థలము.

(5) మున్సిపల్ గంటభూగా (ప్లెక్క)న వుండు మట్టిదిబ్బలను.

శ్రీ కమీషనరువారు 15-12-1952 తేది బుధవారం ఉదయం 9 గం॥లకు నెల్లూరు మున్సిపల్ ఆఫీసునకద్ద బహిరంగముగా వేలము వేయబడును. పాటలో పాల్గొనువారు వివరములను మున్సిపల్ ఆఫీసునకద్ద కనుగొనవచ్చును.

—డి. విశ్వనాథరెడ్డి - కమీషనరు.

More & More
PEOPLE BUY
PLATO
REGD.
PLATO FOUNTAIN PEN No. 55
The pen of the day
M. P. P. I. LTD. BOMBAY 4

సిమెంటు రేకులు
మావద్ద సిమెంటు డోరియారేకులు - సాదారేకులు
సరసమైనధరలకు దొరకును.
—వాకిచర్ల వీరయ్య, సంతపేట - నెల్లూరు.


శాస్త్రీయమైన
భృంగామలకతైలం
కల్పాశ్రమము — నెల్లూరు.

కాకర్ల కామాశయ్యగారి పక్షవాతనివారణడిపో
మా "భువనేశ్వరిగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, కుష్ఠువాతం, నరాలు, రిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కు గల వివరములను చూడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింతకుముందువాని పరిశంసలు లేదు—
ఒక వారంకు ఔషధము రు 7-0-0 లు ప్యాకింగ్‌పోస్టేజి వేరు.
"ఆయుర్వేదశేఖర" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య.
పక్షవాతచికిత్సాలయము (రిజిష్టర్డు) ఆయుర్వేదప్రాక్టీసనరు - 222 గాంధీనగరు - నెల్లూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)
పిల్లల లివర్ & ప్లీను వ్యాధులను నివారించును.
డాక్టరు పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోను నె 86254 రు.
బ్రాంచి: 7, పారంగపాణిపోవిల వీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

తెనాలి డీ॥ ము॥ కోర్టులో

S. C. 371 of 50. E. P. 232 of 52.

అనుము కోటాడ్డి —డిక్రీదారుడు.

పీరభద్ర పిచ్చిరెడ్డి డిక్రీదారులై చనిపోయినం
దున వారి భార్య సీతమ్మ —పుతినిధి.

యీనె 20వ ప్రతివాది స్వాధీనములో వున్న పీరభద్ర పిచ్చిరెడ్డి కా॥ ఆస్తులయి కేలం కాబల సివ స్థిరాస్తివివరం:- గుంటూరు డి॥ దుగ్గిరాల పబ్లిరిజిస్ట్రారువారి ఇలాకా కళభాపురంగ్రామం లోని గ్రామకంఠంబాపరు 250 చ॥ గజముల స్థలము ఇందులోని ఎనుగుబండి విట్టళ్ళ రెండు పూరియిండ్లు, కట్టాలు, ద్వారబంధములతో బాస్తుగలిగి:- [తూ] గజ్జిలవారి [ద] మంచె పూడి రామిరెడ్డి [ప] కొట్టి మబ్బరాయుడు [ఉ] గల్లీబజారు. పర్చాసుపాటు రు 1000/-. అ కేలంవాయిదా 8-12-1952 తేది.

—కోటంరాజు కృష్ణారావు,
డిక్రీదారుడి ప్లీడరు అడ్వకేటు.



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

కుష్ఠు - బొల్లి

సుఖరోగాది చికిత్సానిపుణులు

కేంద్రాలు - ఉత్తరము

రెడ్డి & కో., [రిజిస్టర్డు.]

H.O. గోపాలపురం-(కూడుగోకావిజిల్లా)

(పయా—తణుకు)

బ్రాంచిః- కావుపీది—నెల్లూరు

ఆంధ్రదంత వైద్యశాల

35 తాన్నలగడ్డవారి పీది . నెల్లూరు.

* * *

దంత చికిత్సకు

పండ్లు కట్టుకొనుటకు

కె. మోహనరావును

కదుసుకొనుడు.

నెల్లూరుజిల్లా కొటకపరిస్థితి

కొన్ని చోట్ల అత్తికాయుల ఆహారం!

చెన్నూరు

కోవూరుశాఖలో కొన్నిచోట్ల తిండికొరత, పస్తులుండడాలు. చాలమంది విద్యార్థులు, అత్తిపండ్లు తింటున్నారు. వారిలములలో ఇప్పటికి 400 మంది గ్రామాంతరము వెళ్ళారు. చెరువులో నీళ్ళులేవు. పశువులకు మేతలేదు. గ్రామములో దరిద్రపుగొట్టు కూలీలకు పనులు లేవు. కరువుపనులు ప్రారంభించి గంజికేంద్రం పెట్టి కష్టములు తీర్చవలసినదిగా కోరుచున్నాము.

—ఆవపల్లి వెంకటసుబ్బారెడ్డి

ముత్యాలపాడు

కందుకూరుతాలూకాలో ముత్యాలపాడులో శాఖాగ్రంథపర్యవేక్షణ ఆరంభమైనది, పఠనము కూన్యం. గ్రామస్థులు చూడాగుర్తు లభించే అవకాశంలేక చాలమంది వెళ్ళారు, కొంపట్లు బ్రద్దలకొట్టి తిండించుకుంటున్నారు. మాది జమీందారీగ్రామము 50 సంవత్సరాలనాడు రిజేయుజేసిన చెరువు ఒకటి శిథిలావస్థలోవుంది. కట్టలేదు. చారడు నీళ్ళు పట్టవు అదిగూడా మొన్నటి వర్షాలకు గండికొట్టి మూడు సంవత్సరాలక్రితం దీన్నిచూచి నివేదించుకున్నాము. ఎన్నిచోట్లు తయారుచేయించారు కష్టపడి! తియ్యగా దాని పరిపుష్టి ఎక్కుతోలేదు. అది మంచిస్థితిలో వుండిన, గ్రామస్థులు పరాయిపోట్లకు పోయి అడుక్కుతినవలసిన దుస్థితిపట్టదుగదా! గవర్నమెంటు ఇప్పుడైనా ఈ చెరువు పునరుద్ధరణ విషయం శ్రద్ధవహించాలని ప్రార్థన.

—గంగవరపు అక్కయ్యశాస్త్రి.

శ్రీహరికోట

శ్రీహరికోటకు చెందిన పేర్నేడు, దామరాజు, రోగన్నపట్టు, చెరుమిట్ట వగైరా ఆసేక గ్రామాలలో మూడుసంవత్సరాలుగా దుర్భిక్షం. ఈసంవత్సరం ముందువచ్చిన గాలివానకు పైర్లుపెట్టారుగాని, తర్వాత వర్షంలేనందువల్ల ఎండిపోయినవి. పశువులకు గ్రాసముటకుగూడా నీళ్ళులేవు. మూడు సంవత్సరాల చాకచెట్లు మద్రాసు ఎగుమతికి ఎదురుచూస్తున్నవి. ప్రజల ఆందోళనచెప్పుటకుసీలులేదు. కనిమక్కాయిస్తూ, చాకు థాన్యండిపోయి ప్రారంభించవలెను. పేదలకు తీరవవసతి కలుగజేయవలెను. అడగానితిప్ప మీదుగా మూర్ఖులుపేటమండి, శ్రీహరికోటకు రోడ్డువేయించినయెడల ఎంతోమందికి పనులు దొరుకగలవు. —ముం. వెంకటస్వామిరెడ్డి.

ఆరూరుఫిర్కా

కూర్లూరుపేటతాలూకా ఆరూరుఫిర్కాలో పైర్లు ఎండిపోయినవి. కూలీలకు పనులులేవు. ఈఫిర్కాలో కరువుపనులు తక్షణం ప్రారంభించవలెను. దిన్యం సేను 0-14-0 అమ్మకున్నది. అది కూలికేదినుండా చాలదుర్భరంగా వుంది. చాకిపోలుపెట్టి సహాయపడకుంటే యిప్పటికేవున్న పలపలు మరింత ఎక్కువకు తాయి. —వి. సూర్యప్రకాశరావు.

జలదంకి, చిన్నాలూరు

కావలితాలూకా జలదంకి, చిన్నాలూరు ఫిర్కాలలో కొడవలి భూయ్యమని, వైరంకా పకువులజేసుకొని చేయించారని, పనుగాసానికి చాలకష్టంగా వున్నదని, పనిపాటలు లేనందుల్ల కేదలందను పలపపోకున్నారని, ఇప్పటి కలెక్టరు కష్టం లేకుంటే జవహరీ నిధి ఎద్దడి గూడా సంభవింపవచ్చునని జిల్లాబోర్డు సభ్యుడు కాను వర్కుపాయుడుగారు మా విశేషునికి చెప్పారు.

నాలుగురోజులపస్తుతో అవమానం భరించలేక ఆత్మహత్య?

ఆత్మకూరుతాలూకా తూర్పుశ్రోత్రవల్లి గ్రామంలో కింకర యుర్రియ్య అనే హరిజనుడు, అతనిభార్య, విద్వ కలుపగా వాళ్ళను కోవూరు పస్తుంచేశారని, ఏకాకోలా భర్త పీధిలో కూర్చొని వుండగా భార్యపోయి "తిండిపెట్టలేనివాడిని పెండ్లి ఎందుకు చేసుకున్నావు ఊరోళ్ళనూడా పోషిస్తూ కడుపు మాడ్చుకోవేం. బిడ్డకిట్ల చచ్చిపోయి" అని పలుమండికో మాట్లాడిందని, ఎంతకీయత్నించినా ఆరోజు పూడిరొరకక, గింజలు లభ్యంకాక, అవమానంతో ఆరాత్రి వురిపోసుకొని మరణించాడని ఏ. రాములింగారెడ్డి అనే అతను తెలియజేస్తున్నాడు.

జిల్లాకలెక్టరు, తానిల్దారు తక్షణం దీని నిజానిజాలను విచారించి, యదార్థమైతే రాష్ట్రప్రభుత్వ దృష్టికి తీసుకపోవలసిందిగా కోరుతున్నాము.

—సంపాదకుడు.

సర్వేపల్లి చెర్వుక్రింద

సర్వేపల్లి రిజర్వాయిరు ఆయకట్టు 13 వేల ఎకరాలలో సుమారు 3500 ఎకరాలు కేవరపంట వండినదని, 1500 ఎకరాలకు పైగా వి. బి. 24 పంట వున్నదని, పదిరోజులకాడు ఒక ఆరకటుక చినుకులు పడినందుల్ల, చెరువులో రెండు అడుగుల నీళ్ళు వున్నందువల్ల, మిగత ఏవంవేల ఎకరాల మొలగొలాకు పైరుకు పైరుకు ఒకటడి పాచుతుండ అని, మొలగొలాకు గూడా పడుకుంటని మోటారు మున్సబ్ సర్దార్ రెడ్డిగారు చెబుతున్నారు.

మర్రిపాడు

కోవూరుతాలూకా దువ్వూరు ఫిర్కాలో మర్రిపాడు, కొప్పరపాడు గ్రామాలలో పైర్లు ఎండిపోయినని ఇంతవరకు క్రింద మర్రిపాడులో మాత్రమే పండకయ్యునని గానుక వెంట పిచ్చయ్యగారంటున్నారు.

చెరుకూరు

కందుకూరుతాలూకా చెరుకూరు, దాని పరిసర గ్రామాలైన తిమ్మిరిపాళెం, మాలెపాడు, లింగంగుంట, చెరువుకొమ్ములపాళెం, వెంకటాచలం వగైరా గ్రామాలలో వర్షంలేక మురుగు పైర్లు జీవంలేదు. ఇట్టిపరిస్థితుల్లో వర్షాలతో,

కొనవ పేజీకి

ఇనాం రైతుల రక్షణకు బిల్లుగానీ, ఆర్డినెన్సుగాని తేవలెను

ప్రభుత్వానికి ఇనాందారైతు ఉపసంఘం విజ్ఞప్తి

ఇనాందారైతుల రక్షణకు అవసరమైన బిల్లును తయారుచేయుటకు, రాష్ట్ర ఇనాందారైతు మహాసభచే నియమింపబడిన ఉపసంఘ సమావేశం 30-11-52, 1-12-52 తేదులందు మద్రాసులో జరిగింది. శ్రీ గొట్టు లచ్చన్నగారు అధ్యక్షతవహించారు. సబ్‌కమిటీ తయారుచేసిన చిత్తు బిల్లునుగూర్చి, రైతులు భూములనుండి తొలగింపబడకుండుటకు తీసుకోవలసినచర్యలగూర్చి, సమాలోచనలు జరిగినవి.

సమావేశంలో నెల్లూరు వెంకటాద్రిసాహాయము ('ఇనామ్‌దార్' మేనేజింగ్ ఎడిటరు) అరకవూడి రామచంద్రచౌదరి బి.ఏ.,బి.యల్. (విజయవాడ), వి. పోలిరెడ్డి (కర్నూలు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటరు), ఆర్. వెంకటసుబ్బారావు బి.ఏ., బి. ఎల్. (హైకోర్టువకీలు) పరిశ్రమలు పాల్గొన్నారు.

నిజమేదనగా, అమాయకులైన ఇనాందారైతులను ఇనాందార్లు ఎలాహింసపెడుతున్నది, ఇనాందార్లచేత సివిల్, క్రిమినల్ కేసులు ఎలా యింపబడి, ఎలా బాధపడుతున్నది తెలియజేస్తూ వివిధజిల్లాలనుండి వచ్చినవినతిపత్రాలను పరిశీలించారు.

అట్టిలనుండి ఇనాందారైతులకు వ్యతిరేకమైన శిస్తువసూళ్ళపు పరిరక్షణబిల్లు తీసుకరావాలనే పట్టుదల తనకు లేదని 24-11-52 తేది నివిన్యాసంలో గానించిన ప్రకటనపట్ల కమిటీ తమ సంతృప్తిని ప్రకటించింది.

అన్నిరకాలైన ఇనాములను రద్దుచేస్తూ పరిరక్షణ తీసుకోవలసినదిగా ఇనాందారైతుసంఘం సమర్పించిన వినతిపత్రము ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రివిన్యూ మంత్రి ప్రకటించడానికిగూడా కమిటీ తమహర్షాన్ని తెలియచ్చింది. దీనిపరిగడి చేసుకుంది, ఇనాందారైతులస్థితి దుర్భరమైపోతున్నదని, ఇనాందార్లు రైతులను అన్నివిధాల దౌర్జన్యపద్ధతులతో భూములనుండి తొలగిస్తున్నారని, అందువల్ల ఇనాందారైతుల రక్షణకు కావలసిన తాత్కాలిక సమావేశంలోనే సమగ్రమైన కానూనును తీసుకొనివచ్చుటకు వీలుగా తీర్మానించడం జరిగింది. ఏపరిస్థితుల్లోనైనా ప్రభుత్వం ఈ కానూనును తీసుకరాలేనియెడల రైతులను భూములనుండి వెళ్ళగొట్టడాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఒకఆర్డినెన్సును గాని చేయుటలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది.

1936 ఇనాములరద్దుకు కావలసిన కేడరు ద్వారా గతంలోగానించిన వాస్తవాన్ని సవరణలసిందిగా ప్రభుత్వాన్ని కమిటీకోరింది.

1936 ఇనాముల రద్దుకు, భూములనుండి తొలగించకుండా ఇనాందారైతుల రక్షణకు కమిటీ చిత్తుబిల్లులు తయారుచేసింది. 1908 ఎస్టేటు ల్యాండ్‌యాక్టులోని 3 (2) (డి) సెక్షన్‌లోని 'ఎస్టేటు' నిర్వచనానికిందులుగా చేర్చుటకు, 'ఎస్టేటు'వద్ద నిర్వచనాన్ని సూచిస్తూగూడా ఒక చిత్తుబిల్లు తయారుచేయబడింది.

—— —మా వి.

'లెవీ'పద్ధతిలోని లోపాలు

—శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్య

ఆంధ్రరాష్ట్రీ రైతుసమ్మేళనము అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్యగారు యీ క్రింది పత్రికను చదువుచున్నారు.

"ప్రభుత్వం తిరుగు పార్సిలాలకాలి పథా యోర్డినెన్సు, సబ్సిడీరంగంలో రాష్ట్రంలో పెర్పడే కరువు యిబ్బందుల సన్నద్ధాటానికిగాని ధాన్యం వేరింది నిల్వచేయుంచటం కుం చిత వర్తింప ధాన్యవేరణ కంటే యీ లెవీ పద్ధతి చాలమందిదని అభిప్రాయాన్ని గత 5 సంవత్సరాలు గా రైతుసమ్మేళనంద్వారా ఆందోళన చేయుచునేయున్నాము రైతులకు సరసమైన వస్తువులను విద్యుత్తిధరలకు సప్లయిచేసే బాధ్యత ప్రభుత్వంతీసుకోవవ్వము ఉన్న ధి దారులు తిమళవసరాలపోను కొంతధాన్యమును తిరుయిచ్చే మైనవారికి యిచ్చేమైనధరకు అమ్ముకో టానికి అవకాశంయివ్వటం న్యాయమేనని యిప్పటికియినా ప్రభుత్వం గమనించవందుకు సంతోషం ఏ ఎకరాలకు పైబడ్డవెట్టాదారిచ్చే లెవీధాన్యం వసూలుచేయటం పరియేనజే కాని డ్రైట్టావీరియాలాకూడ కొన్నితాలూకాలలోని కొన్ని పాంతా లు తిక్కుపపంటనిచ్చేవి యున్నవి. ఇట్టిప్రాంతాలలో తగ్గించి వసూలు చేసేఅధికారం జిల్లాకలెక్టర్లకు యివ్వటంమంచిది. రైతులు తమకుటుంబఖర్చులకు, బాకీలు, మంగలి, వాలిజన, కిమ్మరి, కుమ్మరి తదితరఖర్చులన్నిటికి ఈ గింజలమండియే యివ్వవలసివుంటుంది. లెవీ ధాన్యం ప్రభుత్వం తీసికొనేవరకు రైతులు ధాన్యమును అమ్ముకోకూడదనే నిబంధన విధించాలి. క్రొత్తధాన్యం అమ్ముకొని కిస్తులు, కుటుంబపుఖర్చులు, వ్యవసాయపుఖర్చులు, బాకీలు చుర్దుబాటు చేసికోవలసిన అవసరముంతోవుంది. ఇవన్నీ గింజలుఅమ్ముకుంటేకాని తీరదు. కాన అధికారులుపచ్చి లెవీవసూలుచేసి కొనేంతవరకు ధాన్యం అమ్ముకూడదనేనిబంధన తొలగించాలి. రైతు ఈసంవత్సరం రాష్ట్రంలో మెట్టప్రాంతాలు చాలభాగం వర్షాభావంక రైతులు కొకవెబ్బతిన్నాయి. అందులకన అదనపుపంట జిల్లాలనుండి యీ తరుగుప్రాంతాలకు రైతులు ధాన్యాన్ని అమ్ముకానికి విడుదల ఇవ్వవే, వచ్చే అవకాశముంటుంది. కనుక ఈ దృష్టితో కూడా లెవీనిబంధనను తొలగించాలి ప్రభుత్వం సేకరించదలచిన 33 లక్షల టన్నుల ధాన్యం విషయంక్రరపరిస్థితులు రాబోయే సంవత్సరంలో ఏర్పడేపక్షంలో రాష్ట్రానికంతకు సప్లయి చేయము టకు సంపూర్ణాధికారం ప్రభుత్వం తీసుకోవలసిన విషయం. ఈ లెవీసిస్టమ్ అమలు జరిగే జిల్లాలలోని మెట్టప్రాంతాలలో చెరువులు, బావులక్రింద సాగయ్యే ఏరియాకుకూడ కర్తించేదీ లేనిదీ ప్రభుత్వపు ప్రకటనలో విపుల పరచలేదు. ఈప్రాంతాలు కొరకప్రాంతాలు అయినందున వీటిని మినహాయింపుచేయాలి.

రైతులందరికీ సులభంగా అర్థమవుటకుగాను ప్రభుత్వంవారు ఆయా జిల్లాలలో యెంతెంత ధాన్యం వసూలుచేసేది యీక్రింద విపరంగా ప్రకటించినది.

ఉభయగోదావరి జిల్లాలలో (ఏజిల్లాలోను 5 ఎకరాలున్నవారిపట్ల వసూలుచేయరు) 25 ఎకరాలవరకు, రెండవ 5 ఎకరాలు మినహాయించి ఎకరాకు 5 బస్తాల (2 క్వింటాళ్ళకలది) చొప్పున వసూలు చేస్తారు. అంటే 25 ఎకరాలున్న ఆసామిపట్ల రెండవ 5 పోను మిగిలిన 20 కి 100 బస్తాలు వసూలుచేస్తారు.

25 నుండి 40 వరకు ఎకరానికి 6 బస్తాలు చొప్పునను, 40 పైబడి ఎకరానికి 8 బస్తాలు చొప్పున వసూలుచేస్తారు.

కృష్ణా జిల్లాలో 25 ఎకరాల లోపు వారిపట్ల (మొదటి 5 ఎకరాలు మినహాయించి) ఎకరానికి 4 బస్తాలు; 25 నుండి 40 వరకు ఎకరానికి 6 బస్తాల చొప్పున, 40 కి పైబడి ఎకరానికి 8 బస్తాల చొప్పున వసూలుచేస్తారు.

గుంటూరుజిల్లాలో కొలతికిగాను 5 నుండి 15 ఎకరాలవరకు (మొదటి 5 మినహాయించి) ఎకరానికి 7 బస్తాల చొప్పున, 15 పైబడి ఎన్ని ఎకరాలున్నా వాటికి ఎకరానికి 8 బస్తాల చొప్పునను, మిగతా తాలూకాలలో మొదటి 15 లోపుకు 6 బస్తాల చొప్పున, అపైబడి ఎకరానికి 7 బస్తాలచొప్పున వసూలుచేస్తారు.

తంజావూరు జిల్లాలోని తిరుత్తురైపూండి, కొట్టుకొట్టయి తాలూకాలలో మొదటి 25 లోపు 4 బస్తాల చొప్పున, 25 నుండి 40 వరకు 5 బస్తాల చొప్పున (1½ మణుగు బస్తా), 40 కి పైబడి 6 బస్తాల చొప్పునను, మిగతా తాలూకాలలో ఉభయగోదావరి జిల్లాలలో మాదిరిగానే వసూలుచేస్తారు.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారికి అభినందనలు

—నేలటూరు రామదాసు అయ్యంగార్

ఏ. పి. శాసనసభాధ్యక్షులు, నేర్పుకలవారు ఎన్నికైన సందర్భంలో ఏ. సి. సుబ్బారెడ్డి · కి గావించిన సభ్యావధిలో చదువుచున్నట్లోచిన అభినందన వాక్యములను శ్రీ రామదాసు అయ్యంగారుగారు పత్రికా ముఖముగ కొలువుచున్నారు. —సం. ఆ. పై.

నీ వోపాటి యని అటుం దలయెత్తనైతివి కాని యిది యుపయు శా సంకల్పించిన పథాభవ వాక్యము:—

పట్టి మాటులంబోవని కార్యదక్షుండు, క్రమోపకార దీక్షితుండు, అరికిరికుండారము, లంద గొండి ధర్మకోర్కిపై మెందలగు అధికారకోమలుడు అంటుని విప్పు, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి కాకు వంతపడుము,

" నిన్న మొన్నటి వినుఁగా శా మువ్వగొవిరెము,
నీజనకుఁ డిందర్శిత్తుళ్; వేంటి కరవి
పట్టవి బ్రిటిర కృత్తిలు పట్టి తీవు,
బాపు, దశరథుల మెంచెఁ బో క్రతిష్ఠ"

అను కాయమాఁ దోసించుము, ప్రజాపాలనమం జేపట్టి యెన్నిరోండ్లయినవి! ఇట్లు శ్రీ కన్నిక గన్న శ్రీరెడ్డి మహయూర శేయెన్నికం గాని జయముగొనపోవుట కలంగువడికాదు. శ్రీల్లు యూ పెద్ద యెన్నికయంటా, అంతమ అపజయము మనసు యూధాగ్యమునం గలిగినది, పెండ్లు కవాసిలోనే. మునుపు ఎంత సమర్థుడును ఏక కూగా కొలఅధికారముగన్నవాడు, పెండియం అప్పుజే కనుట చాల అరుదు. ఇపుడు పెల్లూరుజిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులుగా శ్రీ ఏ. సి. రెడ్డి కాకున్న కుర్చి యిచ్చరయ్యా!. అనుట పర్యవసాన వాక్యమై యున్నది. జగాలన్నంతకాలము జగాలకు కల్పవృక్షాయమాన కుగు శ్రీకర "అథెన్స్" నగర-ప్రజాస్వామ్య, ఏకీకరణ కర్తయగు సోలను పెల్లుని ఎన్నిక రాజకీయము గలిగి దొరను ఎన్నుకొనలయం కాదే యుక్తమైనదేర్లు, అని విన్నవించుకొను. అటువంటి కల్పించుకొనుటకన్న 'ఆర్యావర్తంలోని స్త్రీలకి ఎలాయించుమన్నాఁడం.

కల్పించే సూర్యోదయ సంపాదనవీక్షణాలో చేసుకే మన కాకీలి పర్యవసానాయము. ప్రాతి కూలకరుకు కల్లి; మరి కాకీలదొరా అనుంగు దూతయ కల్లి సైవము 'ఉందవమ్మ నీళ్ళ ఉరుగు' అని యనుమ గాని కొదుము, కాయన దూతలను ఎన్టిట్లు లాలించి భూపించును, నీవు యడిగిన నీయక పోవును, నోడివారిలో కన యుమ్మాయిని అందమైన పెనుకోసే, అని కాను కలంకపు అందలిని కలంపింపు ఊరకుగవదుగగా, ఆట్లు మన కాకీలి ఆంధ్రకేసరిగాని కాక, మదరాసు రాజ్యమునకి కాక, హిందూకేసరుసంకటు వాసిరెక్కుచున్నట్టిది అనువన్న కొక్కాకో చిత్రములు విందుచున్నది.

ఇక దీవనలు, ఇక సభాలమలు.

నారసింహా లేహ్యం

ఇది రక్తవృద్ధిని, బలమును, కండపుష్టిని, వీర్యవృద్ధిని కలిగించి, మూత్రమును పెంట కృమ్ము పడుటను, సంభోగశక్తి లోపమును ఖండించును.

—20 తులాకోదప్పి రు 3–8–0 లు.

పి. శి. ఏ. టి కంపెనీ,
పెరిదేపి — నెల్లూరుజిల్లా.
దొరికిం:. బ్రింకుకోర్టు - నెల్లూరు.

పక్షవాతమునకు

PARALYSIS CURE (REGD)
(Trade Mark No. 154754)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది.
ఆ వ్యాధినుండి మిమ్ములవిముక్తిచేస్తుంది
దిగులుపడవలదు. వారంమందు రు 7 లు.
బొమ్మా జీవేంద్రి
(బొమ్మా జీవుల కుమారులు) నెల్లూరు.

అందాన్ని — ఆనందాన్ని
రెంటినీ యివ్వగలదు



కుష్ఠు — బొల్లి
వగైరా మేహమచ్చలు — పెగ — నవాయి
వ్యాధులకు గ్యారంటీ చికిత్స
క్యాటలాగు ఉచితం.
జి. వి. రెడ్డి & కో., [రిజిస్టర్డ్]
"కుష్ఠాశ్రమము"
గోదావరిదరం :: కొవ్వూరుగోదావరి.

గవాక్వీన్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరభార్గవీ ఔషధశాల రాజమండ్రి

గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగలవర్తకులు
విన్నబజారు — నెల్లూరు

వీరశైవ చరిత్రకుడు శ్రీ ఆచార్య

— కనకమ్మ, లక్ష్మీబాయమ్మగారల జోహార్లు

పిదుగుపాటుగా పత్రికలో చూశాము. సోదరుడు శ్రీ ఎన్. జి. ఆచార్యగారి ఆకస్మిక నిర్యాణవార్త. కళ్లు చీకట్లుకమ్మినవి. ఇంతలో ఇంత ఘోరం జరుగుతుందనుకోలేదు.

మన్మాయుడు, సౌజన్యమూర్తి, నిర్మల చరిత్రుడు. నిరాడంబరజీవి శ్రీ ఆచార్యగారు మంచితనంతో కడకట్టుపోతపోసిన మూర్తి. శ్రీ ఆచార్య అంతటియోగ్యవ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. ఎంత ఉదారమైన స్వభావమో అంత విశ్వప్రేమతత్వంకూడా. ఒకలక్ష్యం కోసం, ఒక ఆదర్శంకోసం నిర్దుష్టనిధానంతో కేవలకార్యాణంకోసం జీవితాన్ని ధారపోసిన ఉత్తమ వ్యక్తులలో శ్రీ ఆచార్యగారొకరు. ఎందరికో ఆప్తమిత్రుడు. ఎందరికో ఆత్మీయబంధువు. ఎందరికో ఉపకారి. ఆయనను ఆశ్రయించి ఎందరో క్రైకవచ్చారు. ఒకపారి ఆయనతో సన్నిహితపరిచయంగలవారు మరి మరచిపోలేరు. అది ఒక వివరించలేని ఆకర్షణము.

సంపాదకుడుగా, రచయితగా ఆంధ్రలోకానికి శ్రీ ఆచార్య సుపరిచితుడు. రచయితల జీవితానికి ఆయన ఒక చక్కని పరిశీలనాత్మక దిద్దిన పరిమళభుడు. అనేకమంది రచయితలకు గురుప్రాయుడు. నిమగ్నమై సేవచేసేస్వభావం. జీవితంధారపోసి సేవచేసిన చిత్రగుప్త, ప్రజాబంధువంటి పత్రికలు ఆయనకేసని చాలాకాలం వరకు చాలామందిఅభిప్రాయం. సమిష్టసహాయం కోసం ఎంతత్యాగానికైనా, ఎన్నికష్టాలకైనా వెనుదీయనిధీరుడు.

స్వరాజ్యపోరాటంలో మందుదిక్కు స్వాతంత్ర్యోద్యమం శ్రీ ఆచార్య ప్రియుడిని శ్రీ అన్నపూర్ణాదేవి తోడునీడగాను చక్కని సహాయురాలిగా నిర్మించుకున్నది. ఆమె కళా హృదయాన్ని తన పారవ్యక శక్తిని సమ్మేళనించి రచనాశిల్పంలో నూతన సౌందర్యాలు కలయించాడు. అయన రచనలకు ఆమె చిత్రాలు ప్రాణంపోసి, అది ఒక మున్నపైవకోడు. ఆ దంపతుల అతిథ్యసౌభాగ్యం పొందని మిత్రులు తక్కువ. అయన రచనలు హృదయాన్ని కదిపేవి. అయన కాని 'అన్నభూమి' కేకాన్ని ఊగించింది. అయన అమృత హృదయుడు.

తుదపరి శ్రీ కాపిరాజుగారి చికిత్సకు చల్లారకముండే ఇంతలోకే ఇంత విపర్యయం. కాలగుణం తల్లికి కాలగుణంతికి ఇది తీరని కొరత. శ్రీ ఆచార్య ప్రేమమయకర్తవ్యమే తోడ్కొని పాన్నిధ్యములో ఆయనకోక ప్రశాంతస్థానాన్ని నిర్మించి పెట్టింది. మా అన్నపూర్ణాదేవని పీడార్తులకు భరవాళ! ఆ అమృతాత్మునకు కన్నీళ్లతో మా జోహార్లు. పీ. శాంతి.

కమ్యూనిజం విఫలమైతీరుతుంది 3. ★ ★ బెర్‌ట్రాండు రస్సెల్

పాశ్చాత్య సామ్రాజ్యవాదుల పెత్తనంనుండి విముక్తిపొందిన చైనా, తూర్పుయూరోపియన్‌రాజ్యాలకు తలఒగ్గుతుందా ?

ప్రపంచాధిపత్యము సాధించుటకై బయలుదేరిన స్పెయిన్, ఫ్రాన్సు, జర్మన్ చక్రవర్తులవలెనే, నవయుగంలో నూతనప్రపంచ సామ్రాజ్యసాధనకు బయలుదేరిన సోవియట్ నియంత స్టాలిన్‌కుగూడా వెనుకటి దురాశాపరులకు పట్టినదుర్గతి తప్పక సంభవించగలదని విఖ్యాత అంతర్జాతీయతత్వవేత్త బెర్‌ట్రాండ్‌రస్సెల్ వాదము. అంగబలం దృష్ట్యా చూచినా, అర్థబలంచూచుకున్నా ఆధునిక యుద్ధావసరాలలో అగ్రేసరమైన పెట్రోలియం, ఆయుధోత్పత్తి, యుద్ధపరిశ్రమల నైపుణ్యము, నేర్పు, సంగరపారిశ్రామిక విజ్ఞానవికాసాదుల విషయంలోను సోవియట్ రష్యా, పాశ్చాత్యరాజ్యాలకన్నా వెనుకబడివుంటటం సోవియట్ ఓటమికి ప్రముఖ కారణములు కాగలవని రస్సెల్ గతవారం సూచించాడు.

రచన:
బెర్‌ట్రాండ్ రస్సెల్
స్వేచ్ఛానువాదం:
కె. యల్. సింహా

మరియు తూర్పుయూరప్ దేశాలలో నివురుగప్పిన నిప్పువలె అణగియున్న 'జాతీయతత్వం' అరకాళం దొరికినదేతడవుగా, మార్షల్ టిటో యెదురుతిరిగినట్లే, ఒక్కసారిగా రష్యాకు యెదురుతిరిగి, తమజాతీయస్వేచ్ఛను ప్రకటించుకోగలవు. ఈ 'జాతీయవాదము' యొక్క ప్రమాదం కేవలం ఒక్క తూర్పుయూరప్ దేశాలలో మాత్రమేగాదు. కమ్యూనిజంయెడ యెంత గాఢవిశ్వాసమువున్నా చైనావారు సోవియట్ పెంపుడుకుక్కలవలె, వారిచెప్పు చేతలలో వుంటారని యెవరైనా నమ్మగలరా? చైనీయులు గొప్పఆత్మగౌరవం గలజాతి. కార్తేజియనులు రోమ్‌పై దండెత్తిన నాటినుండికూడ ఒకగొప్పసామ్రాజ్యమును యేలిన దర్పంగలజాతి చైనా! చైనీయులు మంచివిద్య, పట్టుదల, పరిశ్రమగల ప్రజలు! అమెరికావారు జపాన్‌కు యుద్ధ పరికరములు రవాణాచేస్తున్న కాలంలోనే, ఏకాకిగా జపాన్‌నుఎదిరించిన ధీరులు కూడా చైనీయులు. 1840 నుండి పాతుకపోయిన పాశ్చాత్య సామ్రాజ్యవాదుల పెత్తనంనుండి విముక్తినిసాధించిన చైనీయులు, తిరిగి తూర్పుయూరోపియన్ రాజ్యాలపెత్తనానికి తలఒగ్గ తారనుకోవాలను. తమజాతీయ ప్రయోజనాలకు ఉపయుక్తంగా వుంటుందని తోచినంతకాలం మాస్కోసాయంపొంది, మాస్కో ప్రక్కన నిలబడగలరు. ఏరోజునైతే మాస్కో పాలకులు చైనీయుల జాతీ ప్రయోజనాలకు భంగకరంగా వ్యవహరించుతారో, అక్షణంలోనే, జర్మనీకి ఆస్ట్రియా యెదురుతిరిగినట్లు యెదురుతిరిగి, ప్రపంచాన్ని విస్మయపరచగలరు.

పాశ్చాత్య సామ్రాజ్యవాదుల స్వయంకృతాపరాధంవల్లనే, ఆసియాలో అఖండమైన, అద్వితీయమైన 'జాతీయతత్వము' యొక్క ప్రభావమును లెక్కచేయకపోయినారు. దానివల్లనే ఆసియాదేశాలు రష్యాకొగిలిలోనికి తోరబడవలసిన పరిస్థితులేర్పడినవి. ఒక్క ఇండియాలో తప్ప ఆసియాయందంతటా వారి తప్పిదం కేవలం. త్వరలోనే పాశ్చాత్యరాజ్యాలకు ఆసియా విషయమై జ్ఞానోదయమైనట్లే, తమ తప్పిదములను సవరించుకొంటారనియూ, రష్యా మాత్రం కొత్తదనాన్ని వ్యక్తపరిచింది, అని యూరోపు పలుకుబడిని పోగొట్టుకొంటుందని నేను భావిస్తున్నాను.

తెల్లవారి ప్రాబల్యాన్ని ఆసియాపై రద్దుచేసి, రష్యావారు కమ్యూనిజం అనే ఒక క్రొత్త ఆయుధమును, క్రొత్త శంఖారావ నినాదాన్ని ఉపయోగిస్తున్నారనే రహస్యాన్ని ఆసియా నాయకులు గుర్తించిన క్షణంలోనే, ఆ యా దేశాలవారు రష్యా కౌగిలినుండి తొలగగలరు. నియంతలుఅందరూ ఒక్కమారినవారే! స్టాలిన్ మాత్రం దీనికి భిన్నంగాదు. కావున ఆసియావారు యీ రహస్యాన్ని గుర్తించేరోజు యెంతో దూరంలోలేదనే నా భావం.

ఇవన్నీ గాక, "కమ్యూనిస్టుకూటమి"లోనే అంతఃకలహాలు పుట్టుకవస్తాయి. మానవ సహజశక్తి మించిన కఠినతరమైన క్రమశిక్షణను విధిస్తుంది నేటి కమ్యూనిజం! సామాన్య సౌఖ్యాలను విశ్రాంతి వినోదములను, ప్రజలు కల్పించాలంటుంది నేటి కమ్యూనిజం! దీనికి అంతరాయం కలుగుతుంది. సామాన్యసౌఖ్యాలు తిరిగి యేనాడు లభిస్తాయో యెవ్వరూ చెప్పలేరు. ఆకాశంలో చేసిన ఇంద్ర ధనస్సులాగే ప్రమాణంపోగొట్టే ప్రయాణీకుడు మిథ్యలైన ఆ యింద్రధనస్సును యెలా చేరుకోలేడో, అట్లే కమ్యూనిజంలో తుదకు సౌఖ్యం అందేదికాదు!

కమ్యూనిజం పొందుతున్న తొలివిజయాల ఉత్సాహంలో పొంగిపోయే కమ్యూనిస్టులలో సుఖానుభూతి అనే ఆశలనింపి, కమ్యూనిస్టుల లోనూ కార్యదీక్ష కుంటుపడక మానదు. మనం సాధించిన విజయ ఫలితములలో మనమూ భాగం పంచుకోవలెగదా? అనే విమర్శలు బయలుదేరుతుంది. నైతిక మానవజాతికోసం సేవ చేస్తున్నా, నాస్తికుడైనా మనం చేస్తున్నది "క్రెమ్లిన్‌"కేనా? అనే ఆలోచనలో పడతారు. సైనికపరంగా అనేకర కల యెత్తుతుంది. ఫ్యాక్టరీలలో పని యెలాసాగుతున్నదో అని మాయనీ చేయుటంబోయి అతివృద ఆపేక్ష లెక్కచేరాలి! స్వాతంత్ర్యశేపన్ యొద శ్రద్ధ, తిరస్కరణ జాస్తివుంటుంది.

మత విశ్వాసాలనుగురించి అప్పటికే కొన్ని, కలహాలు కాలక్షేపాలు పుట్టుకవస్తున్నాయి. రష్యాలోకూడా కలహాలకాలక్షేపం పొందని సూచిస్తూ 'నో క్రాడిల్' అనే పత్రిక నుంచి మంచి జోక్స్ ప్రకటిస్తున్నదికూడ.

'కిశోరగానము' గురించిన జోక్ ఒకటి వినసొంపుగావుంది. భార్యాభర్త లిరువురిమధ్య జరిగిన సంభాషణలు!


భార్య:- ఆ 'కిశోరగానము'ను బోలిన ఆ పాట యెంతో ప్రోత్సాహంగా, మధురంగా వుంది?

భర్త:- ఆ పాట యెవరు రచించినదీ నాకు తెలిసేవరకు యీవిషయమై నేను ఏ అభిప్రాయం చెప్పజాలను!

దీన్నిబట్టి రష్యాలో భావస్వాతంత్ర్యంగూడ లేదని, భావస్వాతంత్ర్య కాంక్ష ప్రజలలో పెరుగుతున్నదని గ్రహించవచ్చును.

ఇంగ్లండులో మతగురువుల పెత్తనం యేవిధంగా అంతమై రెండవఛార్లెస్ రాజరికం వచ్చిందీ, రాబస్‌పియర్ అనంతరం ఫ్రాన్సులో విప్లవభావాలు ఎలా అణగంటిందీ ఎల్లరకు తెలిసిన చరిత్రమే. ఆవిధంగా రష్యాలోకూడ "స్వాతంత్ర్యకాంక్ష" వుంది. అయితే పోలీస్ భయంవల్ల పైకి కన్పించటంలేదు.

సహజస్వరూపాన్నే అణచివుంచగా మార్పు చేయుటకు రష్యనులు ప్రయత్నిస్తున్నారు. వెనకటివారికన్న యీ ప్రయత్నంలో రష్యనులు ముందంజవేసినట్లు కన్పించినా, అది విఫలప్రయత్నం గాక మానదు. ఆ విఫలంతో భావిభూతికి జాతైన జాతులకు సుఖానుభూతి తుదయున్నది.



అల్లూరు పరిదొంగతనం!

పడకోటాలకిత్రితం అల్లూరులో, చెన్నప్ప గుంటవద్ద, జె. బి. 24 సైకిలు, నిలువు రోడుం వద్ద దాగా కొంతకాలం పోయారు. సైకిలు ఎత్తి వారలేదు. సింగపేటలోకూడా యీవిధంగా కొంతకాలం పోయారట.

పూర్వాభద కాకతీయ కొంతకాలం పోయారో, శేష పోలీసువారికి తెలియడంలేదు.

—పి. వి.

* * *

దొనకొండ బ్లాక్‌మార్కెట్

కొద్దిరోజులక్రిందట రివిన్యూ యిన్స్పెక్టరు, దొనకొండ రేషనింగ్ షాపును తనిఖీచేయగా, లోటుపాట్లు బయటపడ్డాయి. డీలరు కొన్ని వెంబర్ల కార్డులు బియ్యం యిచ్చినట్టు రిజిష్టరులో వ్రాసుకొన్నారు. రివిన్యూ యిన్స్పెక్టరు ఆకార్డులను తెప్పించి చూడగా అందులో యిచ్చినట్లు వ్రాయబడలేదు. ఆ కార్డులు గలవారిని అడిగితే వరుసగా మూడునెలలనుండి కార్డుల మీద బియ్యం తీసుకొని నాలుగు మాసాలైందని అన్నారట. వారివద్ద స్టేటుమెంటులు రికార్డు చేశాడట ఆర్. ఐ. ఈ డీలరు ఈ విధంగా ఎంతకాలాన్నుండి చేస్తున్నాడో?

క్షామంలో అల్లాడుతుంటే, డీలర్లు ఇలాంటి దుర్మార్గాలు చేయడం క్షమార్హంగాదు.

—పి. వి.

* * *

మేదరమెట్ల - రావపూడి రోడ్డు నిర్మాణసభ

రావినూతల, బలభల్లి, వందలూరు, కొప్పెరపాడు, దైవాల రావూరు వగైరా గ్రామాల పంచాయితీబోర్డు అధ్యక్షులు, ప్రముఖులు బాకాప్తు చెయ్యటంతో, గత 24 తేదీ బిట్టా లక్ష్మీనారాయణ గారి అధ్యక్షతన, రావినూతలలో సమావేశమయ్యారు.

మేదరమెట్ల రావపూడి రోడ్డు దైవాలరావూరు, పమిడిపాడుమీదుగా వేసినందువల్ల ఎలాంటి వుపయోగముండదని, దైవాలరావూరు నుండి రావినూతల పమిడిపాడుమీదుగా రావపూడికి వేసిన చాల సౌకర్యంగా వుండగలదని, కావున జిల్లాబోర్డు ముందు ఆలోచనను మార్చుకొని పైన సూచించినవిధంగా వేయవలసిందిగా తీర్మానించబడింది. మేదరమెట్ల పొదిలి లక్ష్మీరాత్రి మకాం రావినూతలకు మార్చిన చుట్టుపట్ల గ్రామస్థులకు ఎంతో సౌకర్యంగా వుండగలదనికూడా అభిప్రాయం వెలిబుచ్చబడింది.

ఒకవేళ రోడ్డు వేయడంలో పాలిటిక్సుమూలకంగా వుంటున్నట్లయితే, కనీసం దైవాలరావూరు నుండి, రావినూతలవరకు రోడ్డువేసి, పొదిలి మేదరమిట్లలమ్మ రావినూతలవరకు బస్సేట్లుగా చేస్తే సరిపడగ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు కలిగించవలెనని కోరుతూ కూడా తీర్మానించబడింది.

—పి. వి.

రామచంద్రపురం డి॥ ము॥ కోర్టులో

O. S. No. 309 of 1952.

కనుమూరి వీరరామన్న, సాకిన్—పేటీ—వాది.

కావూరి వెంకన్న, సాకిన్—పేటీ—ప్రతివాది.

యీ నెంబరువాది ప్రతివాదిపైన ప్రామిసోటునుబట్టి పై నెంబరువ దావాదాఖలుచేసినాడు. ప్రతివాది హాజరు అగుటకు కోర్టువారు 16-12-52 తేదీకి వాయిదాచేసినారు. కాబట్టి పై కోర్టులో సదరుతేదీన ప్రతివాదిహాజరై ఆక్షేపణలు చెప్పుకోవలెను.

—యం. వి.శ్రీనారాయణ్'- వాదిప్లీడరు.

మార్కాపురం డి॥ ము॥ కోర్టులో

S. C. No. 76 of 1952.

సముద్రాల కనకయ్య ... —వాది.

తన్నీరు వెంకటయ్య —ప్రతివాది.

యీ నెంబరుదావా ప్రతివాదికి వాదికి ప్రామిసోటుపై బాకీవుండేగా దావా సమన్లు తీసుకోకుండ ప్రతివాది హాజరయ్యేనిమిత్తం 23-1-52 తేదీకి వాయిదా చేసినారు. ఆనాడు పగలు 11 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను.

—ఎం. యస్. శాస్త్రి – వాదిఅడ్వకేటు,

ఎవరెస్ట్ ఆస్బెస్టాస్

సిమెంటు ఉగిసెక్కు మరియు టాయిరెట్టు దొరియా రేకులు - సాదారేకులు, పైపులు మొదలగునవి కంపెనీలిస్టు ధరలకు విక్రయించబడును.

పరుచూరు సుబ్రమణ్యం,

స్టాకిస్టు – ఎవరెస్ట్ ఆస్బెస్టాస్ సిమెంట్ లిమిటెడ్,

ట్రంకురోడ్డు — నెల్లూరు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thippirajuvari St., Nellore.